


ఒక మనిషి గొప్పతనం అతని మెదడులో కాదు హృదయంలో ఉంటుంది

-మహాత్మా గాంధీ

Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 126 | ఆదివారం 12 అక్టోబర్ 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## ప్రధాని మోడీపై ప్రియంకా గాంధీ తీవ్ర విమర్శలు



**హైదరాబాద్-సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాకీ భారత్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం ఆయనతో కేంద్ర మంత్రి జైశంకర్ భేటీ అయ్యారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరిగాయి. ఆ తర్వాత ఢిల్లీలో అమీర్ ఖాన్ ముత్తాకీ మీడియా సమావేశం నిర్వహించారు. అయితే ఈ విలేఖర్ల సమావేశంలో ఒక్క మహిళా జర్నలిస్టు కూడా లేరు. కేవలం పురుష జర్నలిస్టులను మాత్రమే పిలిచి సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం ఇది తీవ్ర దుమారం రేపుతోంది. కేంద్రం తీరును ప్రతిపక్ష నేతలు తప్పుపడుతున్నారు. ఈ వ్యవహారంపై తాజాగా బీజేపీపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేస్తుంది. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఎంపీ ప్రియాంకా వాద్రా స్పందించారు. ఈ సంఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన వైఖరిని స్పష్టం చేయాలని కాంగ్రెస్ నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు. "భారతదేశంలో అత్యంత సమర్థులైన మహిళలను అవమానించడం మన దేశంలో ఎలా అనుమతించబడిందని నిలదీశారు. దేశానికి మహిళలు వెన్నెముక, గర్వకారణం". అని ప్రియాంకాగాంధీ పేర్కొన్నారు. దీనిపై ప్రధాని మోడీ తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

- మిగతా 2లో..

## చైనాపై ట్రంప్ మరోసారి ‘టారిఫ్’ బాంబు



**హైదరాబాద్-సూర్యవాస్తవం, అక్టోబర్11:** అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం మరోసారి తీవ్రరూపం దాల్చింది. చైనా నుంచి దిగుమతయ్యే వస్తువులపై అదనంగా 100 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం సంచలన ప్రకటన చేశారు. అంతేకాకుండా, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో జరగాల్సిన కీలక సమావేశాన్ని రద్దు చేసుకుంటానని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈ పరిణామంతో ప్రపంచ మార్కెట్లలో ఒక్కసారిగా ఆందోళన నెలకొంది.

## కరూర్ తొక్కిసలాట..బాధిత కుటుంబాలను కలవనున్న విజయ్



**హైదరాబాద్-సూర్యవాస్తవం, అక్టోబర్ 11:** కరూర్ తొక్కిసలాట ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు టివికె చీఫ్ విజయ్ ఆదివారం రేపు కలవనున్నారు.

- మిగతా 2లో..

## అన్ని మున్సిపాల్టీల్లో స్మార్ట్ స్ట్రీట్ బజార్లు

**అమరావతి-సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** మోడరన్ కంటైనర్స్‌తో స్మార్ట్ స్ట్రీట్ బజార్‌ను ఏర్పాటు చేశామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వినూత్న ఆలోచనతో తొలిసారిగా నెల్లూరులో వీటిని ఏర్పాటు చేశామని వివరించారు. ఇది చూస్తుంటే.. మనం నెల్లూరులో ఉన్నామా? లేకుంటే విదేశాల్లో ఉన్నామా? అనే ఆలోచన వస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. శనివారం నాడు నెల్లూరు మైపాడు గేటు వద్ద స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను అమరావతి నుంచి వర్చువల్ విధానంలో సీఎం చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా త్వరలో అన్ని మున్సిపాల్టీల్లో ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్లు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అరాచకాలు చేశారంటూ వైసీపీని విమర్శించారు. మద్యం అడ్డు పెట్టుకుని తప్పులు మీద తప్పులు చేశారని మండిపడ్డారు. ఇటీవల నకిలీ మద్యం పట్టుకున్నామని.. ఈ కేసులో తమ పార్టీ వారు ఉన్నా.. వారిని సైతం సస్పెండ్ చేశామని గుర్తు చేశారు. కానీ దీనిని సైతం రాజకీయం చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై మద్యం సీసాలపై హాలోగ్రామ్ ఉంటుందని.. దీనిని ఫోన్‌లో స్కాన్ చేస్తే



మొత్తం వివరాలు వస్తాయని ప్రజలకు తెలిపారు. రాష్ట్రంలో శవ రాజకీయాలు చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై నిప్పులు చెరిగారు. తప్పుడు ప్రచారాలు చేస్తే తాట తీస్తానంటూ వారిని హెచ్చరించారు. ఆడబిడ్డల జోలికి వస్తే సహించబోమని క్లియర్ కట్‌గా వార్నింగ్ ఇచ్చారు. తాము మంచిగా ఉంటామని.. మీ జీవన ప్రమాణాల కోసం పని చేస్తామంటూ ప్రజలకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే మెడికల్ కాలేజీలపై సైతం అనవసర ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కాలేజీలు వస్తే.. 180 సీట్లు అదనంగా వస్తాయని.. తద్వారా పేద వారికి మంచి వైద్యం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారం చేపట్టిన ఈ 16 నెలల్లో చేసింది ప్రారంభం మాత్రమేనని.. చేయాల్సింది చాలా ఉందన్నారు. అయితే విధ్వంసాన్ని అధిగమించడం అంతా ఈజీ కాదని చెప్పారు. పిల్లల భవిష్యత్తుకి ఏఐ అవసరమని స్పష్టం చేశారు. విశాఖకి రూ.90వేల కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయని ఆయన ప్రకటించారు. అలాగే రూ.లక్ష కోట్లతో స్టీల్ ఫ్యాక్టరీ విశాఖకు రానుందని ప్రకటించారు. రాష్ట్రంలో నదుల అనుసంధానం చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు హామీ ఇచ్చారు. ప్రస్తుతం నదుల్లో నీరు పుష్కలంగా ఉందని.. ఈ నీటిని రెండు పంటలకి సాగునీరుగా అందిస్తున్నామన్నారు. మెప్మా, డ్వాక్రా ద్వారా లక్ష మందిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలని ప్రణాళిక రచిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అయితే కూటమి పార్టీలని ఆశీర్వదించాలని ఎన్నికలకి ముందు తాను కోరానని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో తానెప్పుడూ చూడని విధంగా నెల్లూరులో జరిగిన ఎన్నికల సభకి ప్రజలు భారీగా తరలివచ్చారన్నారు. అదే చిత్తశుద్ధి, అంకితభావంతో తానూ పని చేస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఒకప్పుడు ఇంటికి ఒక ఐటీ ఉద్యోగి ఉండాలని భావించామని.. కానీ ప్రస్తుతం ఏ దేశంలో చూసినా మన ఐటీ ఉద్యోగులే ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు. నెల్లూరులో ముందుగానే దీపావళి వచ్చిందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చమత్కరించారు. ఈ సందర్భంగా మహిళా వ్యాపారులతో సీఎం చంద్రబాబు నేరుగా మాట్లాడారు. దుకాణాలు పొందడంతోపాటు నూతన వ్యాపారాలు చేపట్టిన మహిళలు.. తమ ఆనందాన్ని సీఎం చంద్రబాబుతో పంచుకున్నారు.

## మాజీ మంత్రి పేర్ని నానిపై కేసు నమోదు



**హైదరాబాద్-సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పేర్ని నానిపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు డిఎస్‌పి సిహెచ్ రాజా స్పష్టం చేశారు. శుక్రవారం మచిలీపట్నం పోలీసు స్టేషన్‌లో నాని తన అనుచరులతో కలిసి పోలీస్ అధికారి విధులకు ఆటంకం కలిగించారని, ఆర్.పేట సీఐ ఏసుబాబుపై దౌర్జన్యం చేశారని తెలిపారు. ఈ మేరకు చిలకలపూడి స్టేషన్‌లో సెక్షన్ 353,506 క్రింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

- మిగతా 2లో..

## ఇండిగో విమానానికి తప్పిన పెను ప్రమాదం

**హైదరాబాద్:** ఇండిగో విమానానికి పెను ప్రమాదం తప్పింది. మధురై నుంచి చెన్నై వచ్చిన విమానం ల్యాండింగ్‌కు ముందు విండ్ షీల్డ్‌కు పగుళ్లు వచ్చాయి. గమనించిన పైలట్ ఈ విషయాన్ని వెంటనే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్‌కు సమాచారం ఇచ్చారు. అనంతరం విమానం చెన్నై ఎయిర్‌పోర్ట్ లో సేఫ్‌గా ల్యాండ్ అయ్యింది. ఈ ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 76 మంది ప్రయాణికులున్నారు.అక్కడ ప్రయాణికులను సురక్షితంగా దింపేసినట్లు వివరించారు. విండ్‌షీల్డ్‌ను మార్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనకు గల కారణాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. దీనిపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు తాజా ఘటనతో విమానం మధురైకి తిరుగు ప్రయాణాన్ని రద్దు చేశారు. వివరాల్లోకి వెళితే.. ఇండిగోకు చెందిన విమానం 76 మంది ప్రయాణికులతో మధురై నుంచి చెన్నైకి వెళ్తోంది.



అయితే, మరికాసేపట్లో విమానం ల్యాండ్ అవుతుందనంగా విండ్ షీల్డ్‌కు పగుళ్లు కనిపించాయి. అప్రమత్తమైన పైలట్ ఈ విషయంపై ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు విమానాశ్రయంలో తగిన ఏర్పాట్లు చేశారు. అనంతరం విమానం సురక్షితంగా ల్యాండ్ అయినట్లు అధికారులు తెలిపారు. విమానాన్ని పార్కింగ్ కోసం ప్రత్యేక బేకు తరలించినట్లు చెప్పారు.

## విజయవాడ టు సింగపూర్

- వచ్చే నెల 15 నుంచి ఇండిగో విమాన సర్వీసు ప్రారంభం
- ప్రతి మంగళ, గురు, శనివారాల్లో సేవలు అందుబాటులోకి
- అంతర్జాతీయ కనెక్టివిటీతో అమరావతికి విదేశీ పెట్టుబడులు
- పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు



**విజయవాడ-సూర్య వాస్తవం అక్టోబర్ 11:** విజయవాడ నుంచి సింగపూర్‌కు నూతన విమాన సర్వీసులను ఇండిగో సంస్థ ప్రారంభించనుందని కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి కింజారపు రామ్మోహననాయుడు తెలిపారు. నవంబరు 15 నుంచి ఈ సర్వీసు అందుబాటులోకి వస్తుందని, ప్రతి మంగళ, గురు, శనివారాల్లో ఈ విమానం విజయవాడ నుంచి సింగపూర్‌లోని చాంగీ విమానాశ్రయాల మధ్య నడుస్తుందని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన చేసిన రోజే (జూలై 28) ఈ సర్వీసు విషయంపై ప్రస్తావన వచ్చిందని అన్నారు. ప్రవాసాంధ్రుల సమావేశంలో చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లోనే విమాన సర్వీసులు అందుబాటులోకి తెచ్చామన్నారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాల సాధనలో ప్రవాసాంధ్రుల పాత్ర అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కోటి మందికి పైగా ప్రవాసాంధ్రులు సింగ్‌పూర్‌కు ప్రయాణం చేసే అవకాశం ఉందన్నారు. రానున్న రోజుల్లో అంతర్జాతీయ విమాన అనుసంధానా న్ని విస్తృతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సర్వీసు విజయవాడతో పాటు తూర్పు ఆంధ్ర ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. అంతర్జాతీయ కనెక్టివిటీతో అమరావతికి విదేశీ పెట్టుబడులు వస్తాయని, అమరావతిని ప్రపంచ స్థాయి రాజధాని నగరంగా తీర్చిదిద్దేందుకు ఇది దోహదం చేస్తుందని వివరించారు. ఈ నూతన విమాన సేవలు ఏపీని సన్ రైజ్‌స్టేట్‌గా ప్రపంచానికి మరింత దగ్గర చేస్తాయని రామ్మోహన్ పేర్కొన్నారు. కాగా, ప్రజా విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని విమాన సమయాలను రూపొందించడం పట్ల ప్రయాణికుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో విజయవాడ అభివృద్ధి చెందేందుకు ఈ సర్వీసులు దోహదపడతాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని విమాన సర్వీసులు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


## పరీక్ష రాశాక ప్రశ్నపత్రం, జవాబులు చూసుకోవచ్చు

- ఎస్ఎస్‌సీ అభ్యర్థులకు నూతన అవకాశం
- మార్కులకు బదులుగా పర్సంటైల్ విధానం
- ఆధార్ ఆధారిత హాజరు విధానం
- అమలులోకి స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ కీలక సంస్కరణలు
- అభ్యర్థులకు అందుబాటులో ఉండేందుకు ఎక్స్‌లోకి ద ‘ఎస్ఎస్‌సీ’

**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** కేంద్ర ప్రభుత్వ శాఖలు, వివిధ విభాగాల్లో నాన్ గెజిటెడ్ పోస్టులను భర్తీ చేసే స్టాఫ్ సెలెక్షన్ కమిషన్(ఎస్ఎస్‌సీ) తాను నిర్వహించే పరీక్షలకు సంబంధించి కీలక సంస్కరణలు చేసింది. పరీక్ష అనంతరం అభ్యర్థులు తమ ప్రశ్న, జవాబు పత్రాలు చూసుకునే అవకాశం కల్పించిన ఎస్ఎస్‌సీ... ఇకపై మార్కుల ఆధారంగా కాక పర్సంటైల్ విధానంలో మెరిట్ జాబితాను నిర్ణయించనుంది.



- మిగతా 2లో..

# మాజీ మంత్రి పేర్ని నానిపై కేసు నమోదు

(మొదటి పేజీ తరువాయి)

**అసలు ఏం జరిగిందంటే..**

శుక్రవారం వైసీపీ నేత సుబ్బన్నను ఓ కేసు విచారణ కోసం పోలీసులు పిలిచారు. ఈ క్రమంలో అక్కడికి వెళ్లిన పేర్ని నాని సీఐ విధులకు ఆటంకం కలిగించడంతో పాటు హల్‌చల్ చేశారు. సీఐతో పేర్ని నాని గొడవకు దిగారు. మెడికల్ కాలేజీ ధర్నా కేసులో తన అనుచరుడిని వేధిస్తున్నారని, విచారణ పేరుతో రోజూ స్టేషన్ కు పిలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి రాగానే తానంటే ఏమిటో ఏపీ పోలీసులకు చూపిస్తానని పేర్ని నాని హెచ్చరించారు. ఈ ఉదంతానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో తీవ్రంగా పరిగణించిన ఎస్పీ.. మాజీ మంత్రిపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు.

# కరూర్ తొక్కిసలాట..బాధిత కుటుంబాలను కలవనున్న విజయ్

(మొదటి పేజీ తరువాయి)

అయితే బాధిత కుటుంబాల ఇంటింటికి వెళ్లి కాకుండా అందరినీ ఒక ప్రత్యేక వేదికపై విజయ్ కలవనున్నట్లు టివికె పార్టీ శనివారం ప్రకటించింది. దీనికోసం ధర్మపురి జిల్లాలో ప్రత్యేక వేదికను సిద్ధం చేస్తున్నారు. అయితే విజయ్ బాధితులను కలిసే సమయంలో గతంలో మాదిరిగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రతను ఏర్పాటు చేయాలని, వేదిక నుంచి ఒక కిలోమీటరు మేర ప్రజలు ఎవరూ రాకుండా చర్యలు తీసుకోవాలని టివికె పార్టీ డిఎంకె ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. అందుకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ప్రధాని మోడీపై ప్రియంకా గాంధీ తీవ్ర విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

మరో కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం కీలక పోస్ట్ పెట్టారు. ఆఫ్ఘనిస్థాన్ మంత్రి పెస్‌మీట్‌లో మహిళలను అనుమతించనప్పుడు పురుష జర్నలిస్టులు ఎందుకు బహిష్కరించలేదని అడిగారు. మీడియా సమావేశం నుంచి వాకౌట్ చేసి ఉండాల్సిందని పేర్కొన్నారు. ఈ విషయం తనకు షాకిచ్చిందన్నారు. విమర్శలపై కేంద్రం స్పందించింది. ప్రెస్‌మీట్ ఆహ్వానాలు ముంబైలోని ఆఫ్ఘనిస్థాన్ కాన్సులేట్ జనరల్ నుంచే ఎంపిక చేస్తారని.. ఎంపిక చేసిన జర్నలిస్టులకు మాత్రమే ఆహ్వానాలు అందాయన్నారు. ఢిల్లీలోని ఆఫ్ఘనిస్థాన్ రాయబార కార్యాలయం కేంద్ర ఆధీనంలో ఉండదని.. ఇది వారి ఎంపిక మాత్రమేనని స్పష్టం చేసింది.

# అధికంగా ఆందోళన నిద్రలేమి వంటి కారణాల వల్ల హైబీపీ వస్తుంది

**హైదరాబాద్-సూర్య వాస్తవం, అక్టోబర్ 11:**
ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అధిక శాతం మంది హైబీపీ సమస్యతో బాధపడుతున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. హైబీపీనే హైపర్ టెన్షన్ అని కూడా పిలుస్తారు. రక్తనాళాల గోడలపై రక్తం ఎక్కువ పీడనాన్ని కలిగిస్తుంది. దీన్నే హైబీపీ అంటారు. ఈ సమస్య ఉంటే దీర్ఘకాలంలో సైలెంట్ కిల్లర్ గా మారే అవకాశాలు ఉంటాయి. దీంతో హార్ట్ ఎటాక్ వచ్చే ముప్పు ఎక్కువగా ఉంటుంది. హైబీపీ వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. ఉప్పును అధికంగా తీసుకోవడం, కొవ్వు పదార్థాలను అధికంగా తినడం, శారీరక శ్రమ చేయకపోవడం, అధికంగా బరువు ఉండడం, మద్యం ఎక్కువగా సేవించడం, టీ లేదా కాఫీలను ఎక్కువగా తాగడం, పొగ తాగడం, ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉండడం, నిద్రలేమి వంటి కారణాల వల్ల హైబీపీ వస్తుంది. కొందరికి వయస్సు మీద పడే కొద్దీ సమస్య పెరుగుతుంది. వంశ పారంపర్యంగా కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. కిడ్నీ వ్యాధులు, థైరాయిడ్, డయాబెటిస్ వంటి వ్యాధులు ఉన్నవారికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి.

లక్షణాలు..

హైబీపీ సమస్య ఉన్నవారిలో అందరిలోనూ పలు లక్షణాలు కామన్ గా కనిపిస్తాయి. సాధారణంగా బీపీ180/120 ఎఎ ఊఃఉ ఉంటే దాన్ని సాధారణ బీపీ అంటారు. కానీ బీపీ చెక్ చేసినప్పుడల్లా లెవల్స్ ఇంతకన్నా ఎక్కువగా ఉంటే అప్పుడు వారిని హైబీపీ బారిన పడ్డారని నిర్ధారిస్తారు. హైబీపీ వచ్చిన వారిలో తరచూ తలనొప్పి వస్తుంటుంది. ఉదయం ఇది మరింత ఎక్కువగా ఉంటుంది. తల తిరగడం, కంటి చూపు మసకగా మారడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలాగే కొందరిలో ముక్కు నుంచి రక్తస్రావం అవుతుంది. ఇది అత్యంత అరుదుగా సంభవిస్తుంది. ఛాతి నొప్పి, చెవులు, మెడ భాగాల్లో పొడిచినట్లు అనిపించడం, తీవ్రమైన అలసట, ఆందోళన, గుండె అసాధారణ రీతిలో కొట్టుకోవడం వంటి లక్షణాలు హైబీపీ ఉన్నవారిలో కనిపిస్తాయి. అయితే తీవ్రమైన తలనొప్పిగా ఉండి ఎంతకూ తగ్గకపోయినా, శ్వాస తీసుకోవడం మరింత ఇబ్బంది అవుతున్నా, ఛాతిలో నొప్పి బాగా వస్తున్నా ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలవాల్సి ఉంటుంది. లేదంటే ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉంటుంది.

అధిక రక్తపోటును ఆపడానికి ఆహార విధానాల ను పాటించాలి..

హైబీపీ ఉన్నవారు డాక్టర్ ఇచ్చే మందులను క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. అలాగే ఆహారం విషయంలోనూ

పలు మార్పులు చేసుకోవాలి. దీంతో బీపీని గణనీయంగా నియంత్రణలో ఉంచవచ్చు. హైబీపీ ఉన్నవారు అధిక రక్తపోటును ఆపడానికి ఆహార విధానాలు డైట్‌ను పాటించాల్సి ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం ఈ డైట్‌కు ఎంతో ఆదరణ పెరుగుతోంది. కేవలం హైబీపీ ఉన్నవారు మాత్రమే కాకుండా, ఇతర వ్యక్తులు కూడా ఈ డైట్‌ను పాటించేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. ఇందులో భాగంగా తక్కువ సోడియం ఉన్న ఆహారాలు, ఎక్కువ పొటాషియం, మెగ్నిషియం, ఫైబర్ ఉన్న ఆహారాలను తినాల్సి ఉంటుంది. దీంతో బీపీ కంట్రోల్‌లో ఉండడమే కాదు, గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. పండ్లు, కూరగాయల్లో పొటాషియం, మెగ్నిషియం, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి సోడియం స్థాయిలను తగ్గిస్తాయి. బీపీని నియంత్రణలో ఉంచుతాయి. బెర్రీ పండ్లలో ఆంథోసయనిన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి బీపీని తగ్గిస్తాయి. అరటి పండ్లు, పాలకూర, బీట్ రూట్, అవకాడోలు, తృణ ధాన్యాలు, ఓట్స్, బ్రౌన్ రైస్, హోల్ వీట్ బ్రెడ్, కినోవా, చేపలు, పప్పు దినుసులు, బఠానీలు, బాదంపప్పు, గుమ్మడికాయ విత్తనాలు, చియా విత్తనాలు, వాల్ నట్స్, అల్లం, వెల్లుల్లి, పసుపు, మిరియాలు వంటి ఆహారాలను తీసుకుంటుంటే బీపీ నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఇక హైబీపీ ఉన్నవారు రోజూ తప్పనిసరిగా 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి. కనీసం తేలికపాటి వాకింగ్ అయినా చేయాల్సి ఉంటుంది. అలాగే తగినన్ని గంటల పాటు నిద్రించాలి. ఒత్తిడి, ఆందోళనను తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. దీని వల్ల హైబీపీ తగ్గుతుంది. గుండె పనితీరు మెరుగు పడుతుంది. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు.

# పరీక్ష రాశాక ప్రశ్నపత్రం, జవాబులు చూసుకోవచ్చు

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నపత్రం లికేజీలు నిరోధానికి డిజిటల్ వాల్ట్‌ల వినియోగించనున్న ఎస్ఎస్‌సీ .. పరీక్ష కేంద్రాల్లో ఆధార్ గుర్తింపు ఆధారంగా అభ్యర్థుల హాజరు తీసుకోనుంది. పరీక్షల నిర్వహణ మరింత పకడ్బందీగా, అభ్యర్థుల ఎంపిక మరింత పారదర్శకంగా జరిగేలా ఈ సంస్కరణలను అమలులోకి తెచ్చామని ఎస్-ఎస్‌సీ ప్రకటించింది. ప్రశ్నపత్రాన్ని బహిర్గతం చేయడం, అందరికీ అందుబాటులో ఉండేలా చేయడం తాము అమలులోకి తెచ్చిన సంస్కరణల్లో అత్యంత కీలకమైనదని ఎస్ఎస్‌సీ పేర్కొంది. ఇకపై, అభ్యర్థులు పరీక్ష రాసిన వెంటనే తమకు వచ్చిన ప్రశ్నపత్రం, దానికి తామిచ్చిన సమాధానాలతోపాటు కీని కూడా చూసుకోవచ్చునని, వాటిని డౌన్‌లోడ్ కూడా చేసుకోవచ్చని ఎస్ఎస్‌సీ అధికారులు పేర్కొన్నారు. వాటి ఆధారంగా అభ్యర్థులు ఏదైనా ప్రశ్నపై బోర్డును సవాలు చేయవచ్చుని వివరించారు. అయితే, ఏదైనా పరీక్ష వేర్వేరు షిఫ్ట్‌ల్లో జరుగుతుంటే మాత్రం.. ఆ పరీక్షలన్నీ పూర్తయిన తర్వాతే ప్రశ్నపత్రాలు, సమాధానాలు కనిపిస్తాయని, ఆ తర్వాతే సవాలు చేసుకోవాల్సి ఉంటుందని వివరించారు. పరీక్ష జరుగుతున్న సమయంలో ప్రశ్నపత్రం బహిర్గతం కాకూడదనే ఈ నిబంధన అని తెలిపారు. ఓ ప్రశ్నను సవాలు చేసేందుకు గతంలో రూ.100గా ఉన్న రుసుమును కూడా ఎస్ఎసీ రూ.50కి తగ్గించింది. అంతేకాక, ఎంపిక చేసిన పలు పరీక్షల పాత ప్రశ్నపత్రాలను ఇక నుంచి అభ్యర్థులకు అందుబాటులో ఉంచుతామని ఎస్ఎసీ ప్రకటించింది. దీని ద్వారా పరీక్ష సిలబస్, మోడల్ ప్రశ్నపత్రం తదితర అంశాలపై అభ్యర్థులకు స్పష్టమైన అవగాహన ఏర్పడుతుందని తెలిపింది.

**పర్సంటైల్ విధానం..**

ఎస్ఎస్‌సీ అమలులోకి తెచ్చిన సంస్కరణల్లో భాగంగా ఇకపై అభ్యర్థుల ర్యాంకింగ్ లేదా మెరిట్ జాబితాను నిర్దేశిత పరీక్షలో వారు సాధించిన మార్కుల ఆధారంగా కాక పర్సంటైల్ విధానంలో నిర్ణయించనున్నారు. ఇక, ఒకరి బదులు మరొకరు పరీక్ష రాయడం, ఒక అభ్యర్థి ఒకే పరీక్షను పలుమార్లు రాయడం వంటి వాటిని నిరోధించేందుకు ఆధార్ అథెంటికేషన్ హాజరు విధానాన్ని కూడా అమలులోకి తెచ్చామని బోర్డు ప్రకటించింది. ప్రశ్నపత్రాల లీకేజీ సమస్యకు చెక్ పెట్టేందుకు ఇకపై డిజిటల్ వాల్ట్‌ల ద్వారా ప్రశ్నపత్రాలను ట్రాన్స్‌ఫర్ చేయనున్నామని పేర్కొంది. కాగా, అభ్యర్థుల సందేహాల నివృత్తి, ఫిర్యాదుల స్వీకరణకుప్రస్తుతం 18003093063 టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నెంబర్ అందుబాటులో ఉండగా.. దీనికి అదనంగా ఆన్‌లైన్‌లో ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చామని తెలిపింది. ఎస్-ఎస్‌సీ ఇటీవల నిర్వహించిన సీజీఎల్‌ఈ-2025 పరీక్షలో సాంకేతిక సమస్యలతో కొన్ని పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అభ్యర్థుల నుంచి అందిన విజ్ఞప్తులకు స్పందించిన ఎస్ఎస్‌సీ .. సమస్య తలెత్తిన కేంద్రాల్లో పరీక్ష రాసిన వారికి అక్టోబరు 14న మళ్లీ పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించింది. అభ్యర్థులకు ఎస్ఎంఎస్, ఈ మెయిల్ ద్వారా సమాచారం అందిస్తామని వెల్లడించింది. ఈ పరీక్ష రాసిన అభ్యర్థులు కొత్త విధానం ప్రకారం అక్టోబరు 15 నుంచి ప్రశ్నలను సవాలు చేయవచ్చు.

# రాజ్యాంగ పరమైన రిజర్వేషన్లే ముద్దు




- పార్టీల పరమైన రిజర్వేషన్లు వద్దు- దాసు సురేశ్..
- 50 శాతం రేజర్వేషన్ల పరిమితి మించవద్దన్న హై కోర్ట్ మధ్యంతర ఉత్తర్వును ప్రభుత్వం సవాల్ చేయాలి..
- స్టే ను వెకేట్ చేయించడం, సుప్రీం కోర్ట్ లో రివ్యూ పిటిషన్ పై సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే చొరవ చూపాలి..
- బీసీ రిజర్వేషన్ ల అంశాన్ని రాజకీయ పార్టీలు రాజకీయం చేయడం మానాలి..
- 42 శాతం బీసీ రేజర్వేషన్లను అమలు చేయాల్సిన భాధ్యత రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలదే..
- బీసీ రాజకీయ బానిసత్వ విముక్తి కోసమే ప్రజా ఐక్య కూటమి ప్రయత్నాలు .. కలిసి రావాల్సిందిగా బీసీ సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలకు పిలుపు..
- త్వరలోనే అఖిలపక్ష ఆంతరంగిక సమావేశం, ఐక్య కార్యాచరణ ప్రకటన..
- బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్

**హైదరాబాద్-సూర్య వాస్తవం, అక్టోబర్ 11:**
రాజ్యాంగపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రజా ఐక్య కూటమి కన్వీనర్ బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ డిమాండ్ చేశారు. ఈరోజు సచివాలయం మీడియా పాయింట్ వద్ద దాసు సురేష్ మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల ప్రక్రియకు 50 శాతం రిజర్వేషన్ ల పరిమితికి హైకోర్టు అభ్యంతరం పెట్టిందన్న కారణంతో బీసీలకు పాత పద్ధతిలో స్థానిక ఎన్నికలకు వెళితే బీసీ సమాజం చూస్తూ ఊరుకో బోదని హెచ్చరించారు. 50% రిజర్వేషన్ పరిమితిని ఎత్తివేసేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చే బాధ్యత ప్రభుత్వాని దేనిని పేర్కొన్నారు. హైకోర్టు స్టేను కారణంగా చూపుతూ పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లు కట్టబెడతామని మభ్యపెట్టే మాటలు వద్దు అన్నారు. బీసీలను రాజకీయ బానిసత్వం నుంచి విముక్తం చేసే దిశగా ఇకపై మరింత గట్టి అడుగులు వేస్తామని తెలిపారు. ఇది ఐక్య కూటమి పోరాటంతోనే సాధ్యమవుతుందని స్పష్టంగా తెలిపారు.బీసీ రాజకీయ ఆకాంక్షల కోసం ప్రజా ఐక్య కూటమి సమర శంఖం పూరించినట్లు చెప్పారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో పాటు అగ్రవర్ణాల సహకారాన్ని కూడగట్టేలా ప్రజా ఐక్య కూటమిని ఏర్పాటు చేసినట్లు దాసు సురేష్ చెప్పారు. ఇది కేవలం ఓ సమాఖ్య కాదని, ప్రజాస్వామ్యంలో ప్రతి వర్గానికీ రాజకీయ హక్కులు, ప్రాతినిధ్యం కలిగించేందుకు ఒక ఉద్యమ శక్తిగా అభివృద్ధి చెందుతుందని వివరించారు. రాష్ట్రం, దేశవ్యాప్తంగా బీసీలను రాజకీయ బానిసత్వం నుండి విముక్తం చేయడం ప్రజా ఐక్య కూటమి ప్రధాన లక్ష్యమని దాసు సురేష్ పేర్కొన్నారు. 42% రిజర్వేషన్ అమలు కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు.రాజకీయపరమైన రిజర్వేషన్లు వద్దు ? రాజ్యాంగపరమైన రిజర్వేషన్లు ముద్దు" అని దాసు సురేష్ సురేష్ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ ఉద్యమం కేవలం బీసీల కోసమే కాదు ? ప్రజాస్వామ్య హక్కుల సాధన కోసం జరుగుతున్న పోరాటమని.. ప్రతి వర్గం భాగస్వామ్యం కలిగి, న్యాయ సమాజ నిర్మాణంలో చేతులు కలపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కమిటీ: వీరేందర్ గౌడ్ ,యువజన వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మదత కిషోర్ ,రిటైర్డ్ ప్రభుత్వ అధికారి ప్రసన్న,గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బండారు పద్మావతి, రాష్ట్ర కమిటీ సభ్యులు సరస్వతి, వంగ రవి యాదవ్, లక్ష్మణ్, మదన్ యాదవ్, లక్ష్మి, జ్యోతి మాదేవి, భాగ్యలక్ష్మి, వరుణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమంలా వైకాపా కోటి సంతకాల సేకరణ

**రాయచోటి-సూర్య వాస్తవం, అక్టోబర్ 11:**
మెడికల్ కళాశాలలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో సాగుతోంది వాడవాడలా, పల్లె పల్లెనా ,ప్రతి పట్టణాన 17 మెడికల్ కళాశాలలపై ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వైకాపా కోటి సంతకాల సేకరణ చేపట్టింది. శనివారం అన్నమయ్య జిల్లాలోనిరాయచోటి లోని వైఎస్ఆర్సిపి కార్యాలయ ఆవరణలో వైఎస్ఆర్ సిపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమెడికల్ కళాశాలలపై కోటి సంతకాలతో ప్రజల ఆవేదన లను ఆక్ర నందనాలను వైఎస్ జగన్ గవర్నర్ దృష్టికి తీసుకెళ్తున్నారుదీనిలో భాగంగా ఈనెల 10 నుంచి రచ్చబండ 28న నియోజకవర్గాల్లో ర్యాలీలు నవంబర్ 12న జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు 23న నియోజకవర్గాల నుంచి 24న జిల్లా కేంద్రాల నుంచి తర్వాత గవర్నర్ వరకు కోటి సంతకాలు చేరే విధంగా కార్యాచరణనర్సీపట్నం జగన్మోహన్ రెడ్డి పర్యటనకు అనేక ఆటంకాలు సృష్టించారుఆయనప్పటికీ 70 కిలోమీటర్ల వరకు లక్షల మంది స్వాగతం పలికి ఉత్తరాంధ్ర ప్రజలు చూపించిన ప్రేమాభిమానాలు కళ్లారా చూశాంచంద్రబాబు తన బినామీలకు మంచి చేయడం కోసం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో తీసుకొస్తున్నాడు.స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి 17 మెడికల్ కళాశాలలను తీసుకొచ్చిన నాయకుడు ఒక్కడు లేడుమొదటి దశలో ఐదు మెడికల్ కళాశాలలో ప్రజలకు అంకితం చేసిన నాయకుడు జగన్రెండో దశలో మరో ఐదు ప్రారంభానికి సిద్ధమైన వద్దు అని కేంద్రానికి లేఖ రాసి ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుమెడికల్ విద్య కోసం పేద విద్యార్థుల లాంగ్ టర్మ్ కోచింగ్ లకు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. కనీసం వైద్య విద్య అయిన పేద ప్రజలకు ఉచితంగా అందించాలని వైయస్ జగన్ సంకల్పించారుస్వయంగా డాక్టర్ అయిన రాజశేఖర్ రెడ్డి పేద ప్రజలకు ఆరోగ్యం కోసం ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టాడువైద్యం పూర్తి చేసిన వైయస్సార్ రూపాయికే వైద్యం అందించారు. వైయస్సార్ హెల్త్ ట్రస్ట్ పెడితే రకాలుగా గగ్గోలు పెట్టారు.లక్షల మంది గుండె ఆపరేషన్లు చేయించుకుని ప్రాణాలతో ఉన్నారంటే అందుకు రాజశేఖర్ రెడ్డి కారణంచంద్రబాబు ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసేందుకు 2,700 కోట్లు బకాయి పెట్టి దానికి కూడా ప్రైవేటీకరణ చేయబోతున్నాడునేడు పేద ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందగా ఎంత బాధ పడుతున్నారో తెలుస్తోందిచంద్రబాబు కార్పొరేట్ వారి కోసమే పని చేస్తారు, పేదలంటే నిర్లక్ష్యం పేదవాడికి మంచి జరగకూడదనే దురుద్దేశ్యం.ఆరోగ్యశ్రీని నిర్మిణం చేసి మెడికల్ విద్యను దూరం చేసి పేదలకు ఆరోగ్యం విద్య అందకుండా చేస్తున్న చంద్రబాబు. కల్తీ మద్యం వల్ల జగన్ హయాంలో ఏదేదో జరిగిపోయింది అని ఆరోపించిన చంద్రబాబు, కానీ నిరూపణ చేయలేకపోయారు. మిథున్ రెడ్డిని అక్రమంగా 70 రోజులు నిర్బంధించారు, బెయిల్ పేపర్లో స్పష్టంగా మిథున్ రెడ్డికి క్లీన్ చిట్ వచ్చింది. సీనియర్ అధికారులు ధనుంజయ రెడ్డి కృష్ణమోహన్ రెడ్డిలను నిర్బంధించి ఏ ఆధారాలు చూపించలేకపోయారు.సినియర్ అదికారులు ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలను నిర్బంధించి ఏ ఆధారాలు చూపించలేకపోయారు, రాయచోటి పట్టణం చెన్నముక్కపల్లె-లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి ఎదురుగా ఎంపీటీసీ రామచంద్రా రెడ్డి నూతనంగా నిర్మించిన నూతన గృహ ప్రవేశ వేడుకలుకు వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, జెడ్ పి టి సి వెంకటేశ్వర రెడ్డి,మాజీ ఏపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి,సంబేపల్లె వైస్ ఎంపిపి శ్రీధర్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి బేపారి మహమ్మద్ ఖాన్, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, నాయకులు ఎస్ పి ఎస్ రిజ్వాన్, కో ఆప్షన్ సభ్యుడు అయ్యవారు రెడ్డి,సుగవాసి శ్యామ్,నూలివీడు సర్పంచ్ ఉమాపతి రెడ్డి, తిరుపాల్ నాయుడు, చింతల జనార్దన్ రెడ్డి, వాల్మీకిసంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, నవాజ్ క్రిష్, హరినాధ రెడ్డి ,సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.సంబేపల్లె మండలం మోటకట్ల గ్రామం కేతంరెడ్డిగారిపల్లెలో జరిగిన వైఎస్ఆర్ సిపి నాయకుడు జెసిపి ప్రతాప్ రెడ్డి సోదరుడు వసంతు వేణుగోపాల్ రెడ్డి, వారి కుమారులు చరణ్ కుమార్ రెడ్డి,కిరణ్ కుమార్ రెడ్డి ల నూతన గృహ ప్రవేశ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి. మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి,వైఎస్ఆర్ సిపి నాయకులు అమరనాధ రెడ్డి, కాకులపల్లె రమణా రెడ్డి, నూలివీడు సర్పంచ్ ఉమాపతి రెడ్డి, అన్నారెడ్డి, వాసుదేవ రెడ్డి, ఉప సర్పంచ్ సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గాలివీడుమండలం నూలివీడు గ్రామం బోడసానివాండ్లపల్లెలో జరిగిన వైఎస్ఆర్ సీపీ నాయకుడు జగన్నాధ రెడ్డి నూతన గృహ ప్రవేశ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సీపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి. ఎంపిపి జల్లా పద్మావతమ్మ,సర్పంచ్ ఉమాపతి రెడ్డి,ఎంపిటిసి అమానుల్లా, నాయకులు ఎస్ ఆర్ బాష,రమణా రెడ్డి,ఎల్లప్ప,రాజగోపాల్ రెడ్డి,రామాంజులు రెడ్డి,శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.రాయచోటిసీనియర్ రిపోర్టర్ వైవి శివయ్య కుమారుడి వివాహ వేడుకల సందర్భంగా రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లెలోని వారి నివాసానికి వెళ్లి ముందస్తు వివాహ శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డిరామాపురం మండలం హసనాపురం గ్రామం చింతలవాండ్లపల్లె కు చెందిన వారణాసి రెడ్డెప్ప రెడ్డి నూతన గృహ ప్రవేశ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

## సంపాదకీయం

# మహాశాస్త్రా, శాస్తి చేయవా...

శబరిమల బంగారం వ్యవహారంలో మరో కీలక మలుపు చోటు చేసుకుంది. శబరిమల ఆలయ గర్భగుడిలో ఉండే అత్యంత పురాతన యోగదండం, దశాబ్దాల నాటి రుద్రాక్షమాల అదృశ్యమైనట్లు వెల్లడైంది. 2018లో ఈ వస్తువులను బంగారు పూత పూయించడానికి తరలించినప్పటికీ, అవి తిరిగి ఆలయానికి చేరలేదని సమాచారం. ఆలయ బోర్డు సభ్యుల కథనం ప్రకారం, యోగదండం బంగారు పూత కోసం తీసుకెళ్లిన తర్వాత, కొత్త యోగదండం వచ్చినప్పటికీ పాతది మాయమైంది.ప్రస్తుతం శబరిమల అయ్యప్ప క్షేత్రానికి సంబంధించిన ఓ వివాదం కేరళాలో నడుస్తోంది. అయ్యప్ప స్వామికి సంబంధించి కిలోల కొద్ది బంగారం మాయమవ్వడంతో ఈ విషయం కాస్త కేరళ రాష్ట్రంలోనే కాదు దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. అయితే తాజాగా అయ్యప్ప క్షేత్రంలోని బంగారం మాయం అవ్వడం గురించి కొన్ని సంచలన విషయాలు బయటికి వస్తున్నాయి. ఇందులో భాగంగా ఇప్పుడు మనం ఓ విషయం గురించి చూద్దాం. 2019లో కేరళలోని అయ్యప్ప స్వామి గర్భగుడిలో ఉండే ద్వారపాలక విగ్రహాలకు బంగారం పూత పూయాలని వాటిని బయటకు తీశారు. అయితే ఆ సమయంలో మళ్ళీ గుడిలో పెట్టే సమయంలో దాదాపు నాలుగు కిలోల బంగారం మాయమైంది అనే విషయం వెలుగులోకి రావడంతో ఇది కాస్త హైకోర్టులోకి వెళ్ళింది. దాంతో పూర్తి జాబితా రెడీ చేయాలి అని  మాజీ న్యాయమూర్తిని అక్కడి సర్వోన్నత న్యాయస్థానం నియమించింది. అయితే ఈ కేసు హైకోర్టులో ఉండగానే ఈ ఏడాది హైకోర్టులో ఉండగానే హై కోర్ట్ కి చెప్పకుండానే మళ్లీ విగ్రహాలు బంగారం పూత కోసం బయటికి తీశారు. అయితే ఈ వివాదం ఇలా కొనసాగుతున్న వేళ తాజాగా నేషనల్ మీడియా సంస్థలు స్టింగ్ ఆపరేషన్ నిర్వహించగా.. ఇందులో కొన్ని సంచలన విషయాలు బయటపడ్డాయి. అప్పట్లో మలయాళ నటుడు జయరాం ఇంట్లోకి పూజ నిర్వహించడం కోసం ఆ విగ్రహాలను తరలించారు అనే విషయం బయటపడింది.అయితే బంగారం పూత కోసం తీసిన ఆ విగ్రహాలను నేరుగా షాప్ కి తీసుకెళ్లకుండా కొన్ని ప్రైవేట్ ఆలయాలకు, వివిధ ప్రదేశాలకు తరలించి పూజలు నిర్వహించారు. మలయాళ నటుడు జయరాం ఇంట్లో పూజ కోసం విగ్రహాలని తరలించగా ఆ తర్వాత విగ్రహాలను శబరిమల తీసుకెళ్లారు. ఆ సమయంలో బంగారు కవచాలను జయరాం ఇంట్లో పూజలో పెట్టారు. మళ్ళీ పూజ అయిపోయాక శబరిమలకు తరలించారు. ఇలా విగ్రహాలను నేరుగా షాప్ కి కాకుండా ప్రైవేటు ప్లేసులకి వివిధ ప్రదేశాలకు ఎందుకు తరలించారు అనే అనుమానం వ్యక్తం అవుతుంది. గుడిలోని ద్వారపాలకులు, పీఠాలపై ఉన్న బంగారు పూతను టీడీబీ అధికారులు రహస్యంగా తీసేశారని శబరిమల ప్రత్యేక కమిషనర్ కేరళ హైకోర్టుకు నివేదించడంతో ఈ మొత్తం వ్యవహారం మొదలైంది. సెప్టెంబర్ 7న మరమ్మత్తుల కోసం చెన్నైకి పంపినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. అయితే 2019లో ఇలాగే మరమ్మత్తు చేసినప్పుడు కూడా బంగారం బరువులో తేడాలు వచ్చాయి. దీంతో కేరళ హైకోర్టు ఈసారి స్వయంగా విచారణ మొదలుపెట్టింది. విచారణలో తెలిసిన విషయాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. 1.5 కిలోల బంగారం వాడిన ప్లేట్లను ట్ఆః రికార్డుల్లో 'రాగి పలకలు' అని తప్పుగా రాశారు. కానీ 1999లో ఆ క్లాడింగ్ కోసం 1.5 కిలోల బంగారం ఉపయోగించారనే వాస్తవాన్ని టీడీబీ దాచిపెట్టింది. శబరిమల సన్నిధానంలోని ముఖ్య భాగాలకు 1998లో విజయ్ మాల్యాకు చెందిన యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ మొత్తం 30.291 కిలోల బంగారాన్ని స్పాన్సర్ చేసింది. ఇందులో ద్వారపాలకుల క్లాడింగ్‌కు 1.564 కిలోల బంగారం వాడారు. ద్వారపాలకుల మరమ్మత్తులు సన్నిధానంలోనే జరగాలని ట్ఆః నిబంధనలు చెప్తున్నప్పటికీ, వాటిని మరమ్మత్తుల కోసం ఉన్నికృష్ణన్‌కు అప్పగించి చెన్నైకి పంపడం వివాదాస్పదంగా మారింది. 2019లో వస్తువులను అందుకున్న ఉన్నికృష్ణన్, వాటిని మరమ్మత్తు సంస్థకు పంపడానికి ముందే ఒక నెల రోజులు తనవద్దే ఉంచుకుని, చెన్నై, బెంగళూరులో నిధుల సేకరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో నటుడు జయరామ్ కూడా పాల్గొన్నారు. 2019లో మరమ్మత్తు తర్వాత తిరిగి వచ్చిన వస్తువుల బరువులో ఏకంగా 4.5 కిలోల బరువు తగ్గింది. కానీ బోర్డు దీన్ని పట్టించుకోలేదు.  హైకోర్టు విచారణలో ట్రావెన్ కోర్ బోర్డు నిర్లక్ష్యం, అక్రమాలు బయటపడ్డాయి. 1.5 కిలోల బంగారం వాడిన ప్లేట్లను ట్ఆః తమ రికార్డుల్లో 'రాగి పలకలు'గా తప్పుగా నమోదు చేసింది. 1999లో ఆ క్లాడింగ్ కోసం 1.5 కిలోల బంగారం ఉపయోగించారనే వాస్తవాన్ని బోర్డు ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టింది. 1998లో విజయ్ మాల్యాకు చెందిన యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్, సన్నిధానంలోని ముఖ్య భాగాలకు మొత్తం 30.291 కిలోల బంగారాన్ని విరాళంగా ఇచ్చింది. ఇందులో ద్వారపాలకుల క్లాడింగ్‌కు 1.564 కిలోల బంగారం వాడారు. 4.5 కిలోల బంగారం మాయం వెనుక మిస్టరీద్వారపాలకుల మరమ్మత్తులు ఆలయ సన్నిధానంలోనే జరగాలనే ట్ఆః నిబంధన ఉన్నప్పటికీ, వాటిని మరమ్మత్తుల కోసం ఉన్నికృష్ణన్ అనే వ్యక్తికి అప్పగించి చెన్నైకి పంపడం వివాదాస్పదమైంది. 2019లో వస్తువులను అందుకున్న ఉన్నికృష్ణన్.. మరమ్మత్తు సంస్థకు పంపడానికి ముందే ఒక నెల రోజులు తనవద్దే ఉంచుకుని, చెన్నై, బెంగళూరులో నిధుల సేకరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఆ ఏడాది మరమ్మత్తు తర్వాత తిరిగి వచ్చిన వస్తువుల బరువులో ఏకంగా 4.5 కిలోల బరువు తగ్గింది. ఈ భారీ తేడాను కూడా బోర్డు పట్టించుకోలేదు. 2023లోనూ బంగారం పూత మరమ్మత్తు బాధ్యతను ఉన్నికృష్ణన్ మళ్లీ పొట్టి అనే వ్యాపారవేత్తకు అప్పగించారు. 2023లోనూ బంగారం పూత మరమ్మత్తు బాధ్యతను ఉన్నికృష్ణన్ పొట్టి అనే వ్యాపారవేత్తకు అప్పగించారు. ఈ ఆరోపణలు చాలా తీవ్రమైనవని గుర్తించిన హైకోర్టు ఈ మొత్తం వ్యవహారంపై దర్యాప్తు చేయడానికి పోలీసులతో సిట్ ఏర్పాటు చేసింది. అంతేకాదు గుడిలోని ఆస్తుల విలువను లెక్కించడానికి ఒక మాజీ న్యాయమూర్తిని కూడా నియమించింది. ఈ స్కామ్‌పై ప్రతిపక్షాలు కేరళ అసెంబ్లీలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశాయి. వెంటనే దేవాదాయ శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి. ట్ఆః నిర్లక్ష్యం, తప్పుడు రికార్డుల నమోదు, విలువైన ఆస్తుల విషయంలో గోప్యత పాటించడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ దర్యాప్తులో ఇంకా ఎన్నో కీలక విషయాలు బయటపడే అవకాశం ఉంది.మరి శబరిమల అయ్యప్ప బంగారం చోరీ పై ఏ విషయం బయటపడుతుందో వేచి చూడాలి.

# మోహన్ బాబు స్టోరీలో అదే నీతా

## కర్మ రిటర్న్స్



**తిరుపతి, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** కర్మ రిటర్న్స్ అన్న సిద్ధాంతం సినీ నటుడు మోహన్‌బాబుకు అతికినట్టు సరిపోతుందన్న అభిప్రాయం బలపడుతోంది వివిధ వర్గాల్లో. బాబూ? మోహన్ బాబూ రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవయ్యా?. ఇక కాస్కో అని ఏపీ ప్రభుత్వ పెద్దలు కూడా సంకేతాలు పంపుతున్నట్టు అంచనా వేస్తున్నారు తాజా పరిస్థితుల్ని దగ్గరగా గమనిస్తున్న వాళ్ళు. ఇక అసలు విషయానికొస్తే?.. దాదాపు దశాబ్దానికి పైగా టీడీపీ అధినేత చంద్రబాబు, మోహన్ బాబు మధ్య మాటల్లేవ్. గతంలో తెలుగుదేశం పార్టీకి సొంత మనిషిలా ఉండే మోహన్ బాబు?ఆ తర్వాత రకరకాల కారణాలతో దూరమై చాలా కాలంగా పార్టీతో, చంద్రబాబుతో విభేదిస్తున్నారు. ఆ క్రమం లోనే? 2019 అసెంబ్లీ ఎన్నికలకు ముందు వైసీపీకి జై కొట్టారాయన. అదే ఊపులో అప్పుడు సీఎం చంద్రబాబును గట్టిగా టార్గెట్ చేశారు.ఇంకా చెప్పాలంటేనాడు టీడీపీని ఓడించడమే లక్ష్యంగా పనిచేశారన్నది ఎక్కువ మంది అభిప్రాయం. కానీ? వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆ పార్టీతో కూడా టచ్ మీ నాట్ అన్నట్లుగానే ఉన్నారు. అందుకు కారణాలు కూడా చాలానే ఉన్నాయట. తాను కోరుకున్న ఫ్యాన్ పార్టీ అధికారంలోకి రాగానే టీటీడీ ఛైర్మన్ లేదా రాజ్యసభ సీటు ఆశించారట మోహన్‌బాబు. ఆ రెండూ కాకున్నా? చివరికి ఫిలిం డెవలప్ మెంట్ బోర్డు ఛైర్మన్ పదవి అయినా కావాలని తెగ ఆరాటపడ్డారట అప్పట్లో. కానీ? నో యూజ్. ఏ పదవీ దక్కలేదు. పైగా అంతకు ముందు టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ బకాయిల కోసమైతే? తాను విద్యార్థులతో కలిసి రోడ్డెక్కారో? ఆ బకాయిల్ని కూడా పూర్తి స్థాయిలో ఇప్పించుకోలేక ఛీ ఇదా నా పరిస్థితి అంటూ చతికిలపడ్డారట పెదరాయుడు. జగన్ దగ్గర నా పరపతి అరచేతి మందాన ఉందని గొప్పలకు పోయిన మోహన్‌బాబుకు చివరికి తత్వం బోధపడి మెల్లిగా బీజేపీకి దగ్గరైనట్టు చెప్పుకుంటారు. తన విద్యా సంస్థలకు ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ విషయంలో 2019 ఎన్నికలకు ముందు మోహన్ బాబు చేసిన హంగామా అంతా ఇంతా కాదు.నాటి టీడీపీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ?.విద్యార్థులతో కలిసి నడిరోడ్డు మీద కూర్చుని మోహన్‌బాబు చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. ఆ విషయాన్ని ఇప్పటికీ గుర్తు చేసుకుని ఫైరైపోతుంటారు తమ్ముళ్ళు. ఆ ఎపిసోడ్‌లో ప్రతిపక్షంగా వైసీపీ చేసిన హడావిడికంటే?మోహన్‌బాబే చాలా ఎక్కువ చేశారన్న అభిప్రాయం ఇప్పటికీ బలంగా ఉందట ఉమ్మడి చిత్తూరు జిల్లా తెలుగుదేశం కేడర్‌లో. అందుకే ప్రస్తుతం ఆయన తమ మిత్రపక్షం బీజేపీకి దగ్గరైనా? సంబంధంలేని వ్యక్తిగానే చూస్తుంటారు. అదే సమయంలో మోహన్‌బాబు విషయంలో సీఎం చంద్రబాబు మెతక వైఖరి అవలంభిస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేసే టీడీపీ లీడర్స్‌కు కూడా కొదవ లేదు. చంద్రబాబు వైఖరి వల్లే? ఛాన్స్ దొరికినప్పుడల్లా మోహన్ బాబు టీడీపీ మీద విషం చిమ్ముతూ ఉంటారని బహిరంగంగానే విమర్శిస్తుంటారు తమ్ముళ్ళు. కానీ? అదంతా పాత లెక్క అని చెబుతున్నాయట తాజా పరిణామాలు. పెదరాయుడికి ఊహించని షాక్ ఇచ్చింది ఏపీ ప్రభుత్వం. ఇది చూసిన కొందరు టీడీపీ కార్యకర్తలు అవునా? నిజమా? అని ముక్కున వేలేసుకుంటుంటే? ఇంకొందరు మాత్రం ఓ అడుగు ముందుకేసి ఇప్పటి దాకా ఒక లెక్క, ఇక నుంచి మరో లెక్క అంటూ సినిమా డైలాగ్స్ చెప్పేస్తున్నారట. గతంలో ఏ ఫీజు రీ ఇంబర్స్ మెంట్ కోసం రోడ్డెక్కి చంద్రబాబు, టీడీపీ మీద పెద్ద ఎత్తున విమర్శలు చేశారో? అవే నిధులు, కాలేజ్ ఫీజుల మళ్ళింపు వ్యవహారంలో ఇప్పుడు మోహన్‌బాబు ఇరుక్కోవడం చూసి కర్మ రిటర్న్స్ అంటే ఇదేనంటూ కామెంట్స్ చేస్తున్నారు టీడీపీ కార్యకర్తలు. మోహన్‌బాబు యూనివర్శిటీలో తమ దగ్గర అడ్డసుడిగా డబ్బులు పిండుకుంటున్నారంటూ.. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదుతో విచారణకు ఆదేశించింది ఉన్నత విద్యామండలి. విచారణ తర్వాత కాలేజీ మూసివేత, 15 లక్షల రూపాయల ఫైన్ తో పాటు విద్యార్థుల నుంచి వసూలు చేసిన అదనపు సొమ్ము 26 కోట్ల రూపాయలను 15 రోజుల లోపు తిరిగి చెల్లించాలని చెప్పడం మోహన్‌బాబు ఊహించని షాకేనంటున్నారు. దీంతో అవాక్కయిన టీడీపీ కేడర్? ఇది నిజంగా మన ప్రభుత్వమేనా? అలాంటి చర్యలకు ఆదేశించింది నిజమేనా అంటూ తమను తాము గిల్లి చూసుకుంటున్నారట.కొద్దిమంది చిత్తూరు జిల్లా సీనియర్స్ అయితే? ఈ విషయంలో చంద్రబాబు ప్రమేయం పెద్దగా ఉండకపోవచ్చని, అంతకు మించి లోకేష్ పూనుకుని గట్టిగా వ్యవహరించి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. తప్పును తప్పు అని చెప్పడానికి కూడా భయపడాల్సిన అవసరం లేదని, లోకేష్ ఆదేశాలతోనే ఉన్నత విద్యా మండలి స్వేచ్ఛగా విచారణ జరిపి ఈ తరహాలో కఠిన నిర్ణయం తీసుకుందన్న అభిప్రాయం ఉంది సీనియర్స్‌లో. మోహన్ బాబు గతంలో ఎలా వ్యవహరించాడో? అందరికీ తెలుసు కాబట్టే?. లోకేష్ తండ్రిలా కాకుండా ?. ఛాన్స్ దొరికింది కాబట్టి ఓ ఆటాడేసుకుంటున్నారన్న చర్చ గట్టిగా జరుగుతోంది జిల్లాలోదానికి తోడు మోహన్ బాబు రెండో కుమారుడు మంచు మనోజ్ సైతం నేరుగా లోకేష్‌ను పలుమార్లు కలసి తనతో నాన్న, అన్న ఎలా వ్యవహరించారో వివరించారట. కారణాలు ఏవైనాగానీ?. మోహన్‌బాబు విషయంలో చంద్రబాబులాగా కాకుండా?. లోకేష్ గట్టిగా నిర్ణయాలు తీసుకున్నారంటూ? ఉమ్మడి చిత్తూరు టీడీపీ కేడర్ ఖుషీగా ఉన్నట్టు సమాచారం. ఇదే విషయాన్ని సోషల్ మీడియా వేదికగా చర్చకు పెట్టేస్తున్నారు. మన్తో ఎంటర్‌టైన్‌మెంట్ మామూలుగా ఉండదు మరి అంటున్నారు టీడీపీ లీడర్స్. చినబాబు యాక్షన్‌కు పెదరాయుడు రియాక్షన్ ఎలా ఉంటుందోనని ఆసక్తిగా గమనిస్తున్నాయి రాజకీవర్గాలు.

# కమలంలో వినిపించని సౌండ్

**ఏలూరు, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** ఏపీ బీజేపీలో ఏ స్వరాలూ? వినిపించడం లేదు ఎందుకు? పార్టీలో పూర్తి స్థాయి స్తబ్దత పెరిగిపోవడానికి కారణాలేంటి? చివరికి అధికార ప్రతినిధులు కూడా అధికారికంగా ఎందుకు మాట్లాడలేకపోతున్నారు? వాళ్ళ గొంతులకు అడ్డుపడుతున్నదేంటి? ఎంత అధికార కూటమిలో భాగస్వామి అయినా? కనీసమైన రాజకీయ స్పందనలు కరవవడానికి కారణాలేంటి?ఏపీ బీజేపీలో ఎవ్వరూ సౌండ్ చేయడం లేదు. పార్టీ అధికార ప్రతినిధులైతే? అసలే మాట్లాడ్డం లేదు. స్పందించాల్సిన, నోరు తెరవాల్సిన అంశాలు చాలానే ఉన్నాయి. కానీ?అంతా చూద్దాం? చేద్దాం అన్నట్టు నిర్లిప్తంగా ఉంటున్నారట. ఈ తీరు క్షేత్ర స్థాయిలో కార్యకర్తలను అయోమయంలోకి నెడుతోందన్న చర్చ నడుస్తోంది పార్టీ సర్కిల్స్‌లో. ఎవరి సంగతి ఎలాఉన్నా? కనీసం అధికార ప్రతినిధులైనా మాట్లాడాలి కదా..? వాళ్ళెందుకు రియాక్ట్ అవడం లేదు? అలా ఎందుకు జరుగుతోందని ఆరా తీస్తే? అంతా అధ్యక్షులవారి మహిమ అన్న సమాధానం వస్తోందట. మేం కూడా మా అధ్యక్షుడిని ఫాలో అయిపోతున్నాంలే. ఆయనగారికి లేని దురద మాకెందుకంటూ సన్నిహితుల దగ్గర అంటున్నట్టు సమాచారం. మా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవే ఏ విషయంలోనూ ఓపెన్‌గా మాట్లాడ్డం లేదు? ఇక మేమేం నోరు తెరుస్తామని అంటున్నట్టు సమాచారం. మాధవ్ ఎప్పటికప్పుడు సిద్ధాంతాల గురించి చెప్పడమే తప్ప?క్షేత్ర స్థాయిలో రాజకీయ కార్యాచరణపై దృష్టి పెట్టడం లేదన్న అసంతృప్తి ఉందట ఏపీ బీజేపీ వర్గాల్లో. ఆయన జిల్లాల పర్యటనల్లో కూడా సిద్ధాంత పరమైన చర్చలే తప్ప? రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడం, రాజకీయంగా ఉనికి చాటుకోవడం లాంటి అంశాల మీద దృష్టి సారించడం లేదని చెప్పుకుంటున్నారు. ఇటీవల కూటమి కార్యక్రమాల్లో సైతం ఆయన ఫాలోయర్‌లా కనిపిస్తున్నారే తప్ప? రాష్ట్ర అధ్యక్షుడిగా బీజేపీ వాయిస్ వినిపించడంలో వెనకబడుతున్నారన్న అభిప్రాయం బలపడుతోందట.ఆయన ఎందుకు అలా ఉంటున్నారో తెలీక పార్టీ మిగతా నేతలు సతమతం అవుతున్నట్టు సమాచారం. కేంద్రం ఏదైనా కార్యక్రమానికి పిలుపునిస్తేనో, పథకం ప్రారంభిస్తేనో తప్ప? రాష్ట్ర పార్టీకంటూ ప్రత్యేక కార్యాచరణ లేకుండా పోయిందని, అదే పెద్ద మైనస్ అన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది కేడర్‌లో. రాష్ట్ర ప్రజలు ఏం కోరుకుంటున్నారో, అధికార కూటమి భాగస్వామిగా తామేం చేయాలో కూడా క్లారిటీ లేకుండా పోయిందని, ఇదంతా అధ్యక్షుడి ఉదాసీనత వల్లేనన్న చర్చ జరుగుతోందట కమలం వర్గాల్లో. ఏపీ బీజేపీ అధ్యక్షుడు స్పీడు పెంచకపోతే క్షేత్రస్థాయి బలోపేతం కావడం సంగతి తర్వాత? ఉన్న అరకొర బలం కూడా తుడిచిపెట్టుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు కార్యకర్తలు.

# జగన్ పోరాటంపై ప్రజా స్పందన ఎలా ఉందో?



**విశాఖపట్టణం, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి నర్సీపట్నంలో చేసిన పర్యటన ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆయన ప్రభుత్వం మంజూరు చేసిన మెడికల్ కాలేజీలను  ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదు అని వ్యతిరేకత వ్యక్తం చేయడం, దీర్ఘకాలిక ప్రజా ఉద్యమానికి పిలుపునివ్వడం ప్రధానాంశంగా నిలిచింది. అయితే, ఈ పర్యటన నిజంగా రాజకీయంగా ఎంత ప్రభావం చూపిందో అంచనా వేయడం కష్టం.జగన్ పర్యటనలకు తరచుగా పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తారు, కానీ జనమద్దతు నిజానికి ఎంతవరకు ఉందో చెప్పడం అసాధ్యం. గత 15 ఏళ్లుగా ఆయన పర్యటనలకు జన సమూహం వస్తూ ఉంటే, ఆ మద్దతు రాజకీయంగా ఎంత ప్రభావం చూపిందో స్పష్టంగా అర్థం కావడం లేదు. నర్సీపట్నం పర్యటనలో కూడా పెద్ద జనసమూహం ఉత్సాహంతో వచ్చింది. అదే సమయంలో, వ్యతిరేక వర్గాలు కూడా ప్రతిఘటన చూపించాయి. ముఖ్యంగా డాక్టర్ సుధాకర్ మరణం నేపథ్యంలో కొన్ని దళిత సంఘాలు జగన్ పర్యటనను వ్యతిరేకించాయి.ఈ పరిస్థితులు ప్రజల పై జగన్ ప్రభావం అంచనా వేయడం కష్టతరం చేస్తాయి. ప్రజల హైప్ ఉన్నప్పటికీ, వాస్తవ మద్దతు ఎంత ఉందో స్పష్టంగా చెప్పలేమని అనిపిస్తోంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ  నుంచి ఈ పర్యటన విజయవంతమని, ప్రజల మధ్య సానుకూల ప్రభావం చూపించిందని చెప్పడం జరుగుతోంది. అయినప్పటికీ, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో పర్యటన సక్సెస్ అయినా, రాజకీయ ఫలితాలు పరిమితమే అన్న టాక్ నడుస్తుంది. ఇంకా, ఈ పర్యటనలో మొదటిసారి వ్యతిరేకతల స్పష్టత గమనించదగ్గది. గతంలో జగన్ పర్యటనలు సులభంగా, ఎటువంటి వ్యతిరేకత లేకుండా సాగాయి, కానీ ఇప్పుడు వివిధ వర్గాల నిరసనలు పర్యటనల్లోకి ప్రవేశించాయి. ఐదేళ్ల పాలనలో ఎదురైన లోపాలు, ప్రజల ఆగ్రహం ఈ పర్యటనల్లో ప్రత్యక్షంగా దర్శనమిచ్చాయి. జగన్ మోహన్ రెడ్డి ఈ పర్యటన ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే, వ్యతిరేకత, మద్దతు మిశ్రమంగా ఉండడం వలన, రాజకీయంగా సాధించిన ఫలితాన్ని అంచనా వేయడం కష్టతరం. నర్సీపట్నం పర్యటన, పార్టీ కోసం ఒక కొత్త పరీక్షగా, రాజకీయ సన్నివేశంలో ప్రత్యేక సందర్భంగా నిలిచింది. మొత్తానికి, జగన్ పర్యటనలో ప్రజల మద్దతు ,వ్యతిరేకత, పార్టీ హైప్ రాజకీయ సవాళ్ల సమ్మేళనం ఒక ప్రత్యేక రాజకీయ పరిస్థితిని సృష్టించింది.

**కోటి సంతకాలు:** నవంబర్ 25 వరకు సాగే ఈ ఉద్యమం "కోటి సంతకాల ప్రజా పోరాటం" గా నిర్వహించనున్నారు. ఉద్యమం మొదటి దశలో గ్రామస్థాయిలో సంతకాల సేకరణ జరుగుతుంది. నవంబర్ 22 వరకు ప్రతి గ్రామంలో ప్రజలు పాల్గొని తమ సంతకాలను ఇవ్వనున్నారు. నవంబర్ 28న నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించనున్నారు. నవంబర్ 12న జిల్లా కేంద్రాల్లో కూడా ప్రజా ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని పార్టీ నిర్ణయించింది. తరువాత దశలో, నవంబర్ 23న సేకరించిన సంతకాల పత్రాలను నియోజకవర్గాల నుంచి జిల్లా కేంద్రాలకు తరలిస్తారు. నవంబర్ 24న లారీలలో వాటిని తాడేపల్లిలోని పార్టీ ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చి ప్రజల సమక్షంలో ప్రదర్శిస్తారు. చివరిగా నవంబర్ 25న ఆ కోటి సంతకాల పత్రాలను గవర్నర్‌కు సమర్పించనున్నారు.ఈ ఉద్యమం ద్వారా ప్రజల అభిప్రాయం స్పష్టంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనే జగన్ ఉద్దేశ్యంతో ఉన్నారు. ప్రజా ఆస్తులను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి ఇవ్వడం సరైంది కాదని, ప్రజల ఆరోగ్య హక్కులను కాపాడటానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన చెప్పారు. మెడికల్ విద్య మరియు వైద్య సేవలు ప్రభుత్వ బాధ్యతగా కొనసాగాలని, ప్రజలు కూడా దీనిపై స్పష్టమైన సందేశం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయంగా కూడా ఈ ఉద్యమం జగన్ మోహన్ రెడ్డికి ఒక పరీక్షగా మారింది. ప్రజల మద్దతు ఎంతవరకు లభిస్తుందో, ప్రభుత్వం ఈ ఒత్తిడికి ఎలా స్పందిస్తుందో అన్నది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిగా మారింది.

## అర్హులైన పాత్రికేయులందరికీ అక్రెడిటేషన్ ఇవ్వాలి

◆గుంటూరు జిల్లా ఐఅండ్‌పీఆర్ డీడీకి నిమ్మరాజు వినతి



**గుంటూరు ప్రతినిధి, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** ప్రభుత్వ ఆదేశాలు, నిబంధనలను గౌరవిస్తూనే అర్హులైన పాత్రికేయులందరికీ అక్రెడిటేషన్ సౌకర్యం కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు కోరారు. సమాచార, పౌర సంబంధాల శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన తన చిరకాల మిత్రుడు ఎల్.రమేష్‌ను గుంటూరులోని కార్యాలయంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా నిమ్మరాజు మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే అత్యధికంగా జర్నలిస్టులు వుండేవారని, 1981 నుంచి 1999 వరకు తాను 10 ఏళ్లపాటు అక్రెడిటేషన్ కమిటీ, దాడుల నివారణ కమిటీలలో సభ్యునిగా వ్యవహరించానని గుర్తుచేశారు. ఆ సమయంలో డీపీఆర్వోలుగా సేవలందించిన ఎ.విఠల్ రావు, ఎల్.స్వర్ణలత, ఎస్.లాల్ జాన్ తదితరులు, ఏఒక్కరు కూడా తనకు అక్రెడిటేషన్ కార్డు లేదనకుండా పాత్రికేయులకు ఎంతగానో సహకరించారని తెలిపారు. అలాగే నాటి కలెక్టర్లు, ఆర్టీసీ ఉన్నతాధికారులు సహకరించారు. సుదీర్ఘకాలం తర్వాత ఇపుడు కమిటీలు ఏర్పాటవుతున్నందున అర్హులకు జీవోలు అడ్డువస్తే ఆలోచించి, పరిశీలించి, తక్షణం తగిన నిర్ణయం తీసుకునే అవకాశం వుందన్నారు. గతంలో తాము ఇదే రీతిలో వ్యవహరించామని ఆయన పేర్కొన్నారు. 1999-2001 మధ్య తాను విశాఖపట్నంలో పనిచేస్తున్నపుడు తొలుత ఎ.వి.నరసింహులు, ఆపై ఎల్.స్వర్ణలత డీపీఆర్వోలుగా పనిచేస్తే, రమేష్ ఏపీఆర్వోగా పనిచేశారని నిమ్మరాజు గుర్తుచేశారు. ఆ సమయంలో తాను అక్కడ కూడా అక్రెడిటేషన్ కమిటీ సభ్యునిగా పనిచేశానన్నారు. 1996లో ఏపీఆర్వోగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన రమేష్ 2004 వరకు విశాఖలోనూ, ఆపై డివిజనల్ పీఆర్వో, డీపీఆర్వో, అడిషనల్ డైరెక్టర్ గా గత నెల వరకు ఉత్తరాంధ్రలో పనిచేస్తూ జర్నలిస్టులతో సన్నిహితంగా మెలిగారని నిమ్మరాజు తెలిపారు. గత 35 ఏళ్లుగా కార్యాలయంలో వివిధ హోదాల్లో పనిచేస్తూ ఇటీవల కొంతకాలం ఇంచార్జ్ డీపీఆర్వోగా, ప్రతి జర్నలిస్టు కు సహకారిగా పనిచేస్తూ వచ్చిన డివిజనల్ పీఆర్వో శ్యామ్ ను ఈ సందర్భంగా నిమ్మరాజు అభినందించారు.

## మదనపల్లె జిల్లా ఆస్పత్రిలో పురిటి బిడ్డ మృతి





**మదనపల్లె, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పురిటి బిడ్డ మృతి కలకలం రేపుతోంది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. చిత్తూరు జిల్లా, పుంగనూరు నియోజకవర్గం, చౌడేపల్లి కుమ్మరవీధికి చెందిన కవిత (36) రెండో సారి గర్భం దాల్చింది. 12 ఏళ్ల తర్వాత రెండవ సారి గర్భం దాల్చిన కవిత కు శుక్రవారం రాత్రి ప్రసవ నొప్పులు రావడంతో, కాన్పుకోసం రాత్రి మదనపల్లె జిల్లా ఆసుపత్రికి కుటుంబీకులు తీసుకువచ్చారు. శనివారం ఆమె ఆడ బిడ్డకు జన్మ నిచ్చింది. ఆ బిడ్డ అప్పటికే చనిపోయి ఉండడంతో వైద్యుల నిర్లక్ష్యం వల్లే తమ బిడ్డ చని పోయిందని బంధువులు ఆరోపిస్తూ వైద్య సిబ్బందితో గొడవకు దిగారు. బిడ్డ కడుపు లోనే ఉమ్మ నీరు తాగి చని పోయిందని డాక్టర్లు తెలిపారు. దీంతో కొంతసేపు జిల్లా ఆసుపత్రి ప్రసూతి విభాగంలో ఉద్రత నెలకొంది. సమాచారం అందుకున్న రెండవ పట్టణ పోలీసులు ఘటన స్థలం వద్దకు చేరుకొని ఇరు వర్గాలకు సర్ది చెప్పారు. అయితే వైద్యుల నిర్లక్ష్యంతో తమ బిడ్డ చనిపోయిందని మృత శిశువు తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు..



## బూదిలిలో రెండు స్టార్టర్ల చోరీ


**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** గోరంట్ల మండలం లోని బూదిలి గ్రామానికి చెందిన రైతు విష్ణువర్ధనరెడ్డికి చెందిన వ్యవసాయభూమి వద్ద ఏర్పాటు చేసుకొన్న రెండు విద్యుత్ స్టార్టర్లను శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించి నట్లు బాధిత రైతు ఎస్ ఐ రామచంద్రకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు, వీటి విలువ రూ. ఒక్కటి కంపెనీ స్టార్టర్ కాగా, మరొకటి అసెంబుల్ విలువ సుమారు రూ. 13 వేలు ఉందన్నారు, పొలంలో చెరుకు, మొక్కజొన్న, వరి పంటలను సాగుచేస్తున్నారు.

# ‘ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి’తో జిల్లాకు లబ్ధి

### ‘ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి’తో జిల్లాకు లబ్ధి : ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

### ఈ పథకం జిల్లా అభివృద్ధికి ఎంతో ఉపయోగం : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్






**అనంతపురం కలెక్టరేట్, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** న్యూఢిల్లీ లోని నేషనల్ అగ్రికల్చరల్ సైన్స్ కాంప్లెక్స్ (ఎన్.ఏ.ఎస్.సి) నుంచి శనివారం నిర్వహించిన ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన (పీఎండిడికెవై) పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గౌరవ భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం నుంచి వర్చువల్ విధానంలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించే కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఏడిసిసి బ్యాంక్ చైర్‌పర్సన్ ఎం.కేశవరెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ ఎన్.వెంకటేష్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఆర్డీటీ ఏకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి, రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ చైర్మన్ జి.నారాయణస్వామి, రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ నరేష్, బిజెపి పార్లమెంట్ ఇంచార్జ్ లలిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నేషనల్ అగ్రికల్చరల్ సైన్స్ కాంప్లెక్స్ నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక రైతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, రైతులు ప్రయోజనాల కోసం అనేక పథకాలు తీసుకొచ్చామన్నారు. పాల ఉత్పత్తుల్లో ప్రపంచం లోనే ప్రథమ స్థానంలో ఉన్నామని, వ్యవసాయ రంగంలో నేడు ధనధాన్య కృషి యోజన, పప్పుధాన్యాల ఆత్మ నిర్భరత అనే రెండు పథకాలు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఏ పథకం ప్రారంభించిన పేదలను దృష్టిలో పెట్టుకునే చేస్తున్నామని, రైతుల కోసం ఖర్చు చేయడంలో వెనుకాడేది లేదని, రైతులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వాలు రైతులను ఏనాడు పట్టించుకోలేదని, రైతులు ముఖాల్లో ఆనందం చూడాలనేదే మా మొదటి ప్రాధాన్యత అని, రైతులకు ఎదురవుతున్న సవాళ్ల పరిష్కారంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మొట్టమొదటిగా వెనుకబడిన అనంతపురం జిల్లాని ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన స్కీంకు ఎంపిక చేసినందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలిపారు. భారత దేశంలోనే అత్యంత అల్ప వర్షపాతం నమోదు కాబడే రెండవ జిల్లా అయిన ఈ జిల్లాకు ఈ పథకం ద్వారా ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. వ్యవసాయానికి సంబంధించి మేలైన విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ఎరువుల వాడకం, యాంత్రీకరణ ద్వారా ఉత్పాదక శక్తిని పెంచడం, పంట సాగుల ప్రోత్సాహం అందించడం పాడి మరియు చేపల పెంపకంతో సమీకృత వ్యవసాయం చేసేలా చేయూత ఇవ్వడం కోల్డ్ స్టోరేజ్ లు, ప్యాకేజింగ్ మరియు గ్రేడింగ్ యూనిట్లు, వేర్ హౌజ్ ఏర్పాటు చేయడం, రైతులకు తక్కువ వడ్డీ కే స్వల్ప మరియు దీర్ఘకాలిక రుణాలు అందించే ప్రక్రియ మరింత సులభతరం కావటం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ప్రోత్సహించడం, డ్రిప్ ఇరిగేషన్ ను మరింత విస్తరించడం, చెరువులని, కుంటలని పునరుద్ధరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ప్రత్యేక చొరవతో అనంతపురం జిల్లాలో డ్రిప్ సౌకర్యం ప్రతి రైతుకి అందజేసినందువల్ల డ్రిప్ సౌకర్యాన్ని ఉపయోగించుకున్న జిల్లాగా దేశంలో రెండవస్థానాన్ని పొందిందని, ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో అనంతపురం జిల్లా ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఏపీగా పిలవబడుతోందన్నారు. ఎన్నో అద్భుతమైనటు వంటి అవకాశాలు పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం ద్వారా రైతులకు సహాయం చేస్తునందుకు జిల్లావాసుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ పీఎం ధన్-ధాన్య కృషి యోజన పథకం అమలువల్ల జిల్లా అభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం కింద దేశంలో 100 జిల్లాలను అభివృద్ధి చేస్తామని ప్రకటించగా, అందులో అనంతపురంజిల్లాతోపాటు శ్రీ సత్య సాయి, అల్లూరి సీతారామరాజు, అన్నమయ్య జిల్లాలు ఉన్నాయన్నారు. ఈ పథకం అమలుతో జిల్లాలో వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడం, పంట వైవిధ్యం పెరుగుదల, స్థిరమైన వ్యవసాయ పద్ధతులు, పంట అనంతర నిల్వ మరియు విలువ జోడింపును పెంచడం, నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, దీర్ఘకాలిక మరియు స్వల్పకాలిక క్రెడిట్‌ను సులభతరం చేయడం లక్ష్యాలుగా ఉన్నాయన్నారు. పీఎం ధన్-ధాన్య కృషి యోజన పథకంను సమర్థవంతమైన ప్రణాళికతో అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపి పిడి రఘునాథ రెడ్డి, డిసిఓ అరుణకుమారి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, డిఆర్డీఏ పిడి శైలజ, బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజేష్, రెడ్స్ సంస్థ భానుజ, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**పత్తికొండ టౌన్, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటించి వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించాలని పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ అన్నారు. తుగ్గలి మండల కేంద్రంలో రామాలయం గుడి దగ్గర సబ్సిడీ పప్పుశనగ విత్తన పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటించి వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించాలని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక నిధులు ఖర్చు చేస్తోందన్నారు. వైసిపి గవర్నమెంట్ లో నిలిచిపోయిన సబ్సిడీ డ్రిప్ పరికరాలను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 90% సబ్సిడీతో రైతులకు అందజేస్తున్నామన్నారు. రైతులకు సకాలంలో సబ్సిడీ విత్తనాలు, ఎరువులు అందజేసి ఆదుకుంటామని తెలిపారు. రైతులు రసాయనిక ఎరువులు వాడకుండా సేంద్రియ పద్ధతులు పాటించి సేంద్రియ వ్యవసాయం చేయాలని రైతులను కోరారు. అనంతరం రైతలకు ఏవో సురేష్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో రైతులకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్యామ్ కుమార్. ఈ కార్యక్రమంలో రైతులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## యువకుడికి విద్యుత్ షాక్

**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** మండలంలోని పాలసముద్రంలో కూలీ పనులు చేసుకుంటున్న ఆసిఫ్ (21) అను యువకుడికి కరెంట్ షాక్ తగలడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్సలు అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు వైద్యులు తెలిపారు.

### పెద్దేరు ప్రాజెక్టు వైస్ చైర్మన్‌కు

## తీవ్రగాయాలు

### పరిస్థితి విషమం





**మదనపల్లె, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** తంబళ్లపల్లె మండలంలో శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్దేరు ప్రాజెక్టు వైస్ చైర్మన్ తీవ్రంగా గాయపడ్డాడు. ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండల వారి పల్లి కు చెందిన పెద్దేరు ప్రాజెక్టు టిడిపి వైస్ చైర్మన్ శివయ్య 56 అదే ఊరికి చెందిన దివాకర్ 36 బైకులు సొంత పనిపై తంబళ్లపల్లికి బయలుదేరారు. స్కూటర్ మార్గమధ్యంలోని బోయపల్లి వద్దకు రాగానే బైకు అదుపుతప్పి పడి తీవ్రంగా గాయపడ్డట్లు తెలిపారు. స్థానికులు గుర్తించి వారిని వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి చికిత్స అనంతరం వారిలో శివయ్య పరిస్థితి విషమించడంతో వెంటనే తిరుపతి రుయాకు వెళ్లాలని రిఫర్ చేశారు. ఘటనపై కేసు దర్యాప్తులో ఉందని తంబళ్లపల్లె ఎస్సై ఉమా మహేశ్వర్ రెడ్డి తెలిపారు

## బాలుడి ప్రాణాలు తీసిన వేడి టీ

**యాడికి, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** వేడి వేడి టీ ఓ బాలుడి ప్రాణాలు తీసిన సంఘటన యాడికిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చెన్నకేశవ స్వామి కాలనీలో రామస్వామి-చాముం డేశ్వరి అనే దంపతలులు నివసిస్తున్నారు. ఈ దంప తులకు యశస్వి(2), హృతిక్(4) అనే పిల్లలు ఉన్నారు. ఫ్లాస్క్‌లో తల్లి వేడి టీ పోసి ఉంచింది. నీళ్లు ఉన్నాయనుకొని హృతిక్ ఫ్లాస్క్‌లోని టీని తాగాడు. తీవ్ర గాయాలవడంతో స్థానిక ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపు రంలో ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఎన్ఐసియులో చికిత్స పొందుతూ బాలుడు చనిపో యాడు. కుమారుడు అకాలమరణం చెందడంతో తల్లిదండ్రులు కన్నీంటిపర్యంతమయ్యారు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# ఆడపిల్ల దేశానికి గర్వకారణం

## అంతర్జాతీయ బాలికా దినోత్సవంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వేణుగోపాల్



**గుంతకల్, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** గుంతకల్ మండలంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు కేజీబీవీ స్కూల్ మాలాపురంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమంలో భాగంగా వేణుగోపాల్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం అంతర్జాతీయ బాలికా దినోత్సవం థీమ్: “అమ్మాయి నేను, నేను నడిపించే మార్పు: సంక్షోభం యొక్క ముందు వరుసలో ఉన్న బాలికలు” అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబరు 11న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. ఇది బాలికల హక్కులను రక్షించడానికి, క్షేత్రస్థాయిలో లింగ అసమానతలను తగ్గించడానికి, బాలికలను విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో సాధి కారతవంతులను చేయడానికి ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై (లింగ వివక్ష, విద్యా లోపం, ఆరోగ్య సేవలకు అందకపోవడం, బాల్య వివాహం) అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యం 2012లో తొలిసారి ఈ దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి గుర్తించింది.



అప్పటినుండి ఇది బాలికల హక్కుల కోసం పోరాడే ప్రత్యే కంగా పేర్కొన్న రోజుఅని ఇది బాలికల అభివృద్ధికి, తమ సామ ర్థ్యాన్ని ప్రదర్శించుకు నేందుకు ఒక వేదికగా ఉపయోగపడు తుందనీ. బాలికల హక్కులకు ప్రాధాన్యత, వారి నాయకత్వానికి గుర్తింపు, వివక్షలు తొలగింపు, బాలికలకు ధైర్యాన్ని, సమాన అవకాశాలను పంచడం ఉద్దేశ్య మని ముఖ్యంగా బాలికలకు విద్య, పోషణ, ఆరోగ్యం, రక్షణ, చట్టపరమైన హక్కులు వంటి అంశాల్లో సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందినీ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న వివక్ష లను తొలగించడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహిళా సాధికారత, బాల్య వివాహాల నిర్మూలన, బాలికల భవిష్యత్తుకు మార్గ దర్శకంగా ఈ రోజు ద్వారా కృషి చేయాలినీ ఈ అంత ర్జాతీయ బాలికా దినోత్సవం ద్వారా బాలికలకు ప్రపంచవ్యాప్తంగా సమాన హక్కులు, అవకాశాలు కల్పించడానికి, లింగ సమానత్వాన్ని అందించడానికి కృషి చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వేణుగోపాల్ మరియు సూపర్వైజర్ అమృతలత, హెల్త్ అసిస్టెంట్ నూర్ మహమ్మద్, ఎం ఎల్ హెచ్ పి శారద, ఏఎన్ఎం హేమలత, జ్యోతి ఆశా పాల్గొన్నారు.

---

# అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలి : మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** పార్వతీ పరమేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరుకున్నారు. బుక్కపట్నం మండలంలోని కృష్ణాపురం గ్రామంలో పార్వతీ చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్ట తోపాటు ధ్వజ స్తంభం ప్రతిష్ఠ కార్యక్రమానికి శవివారం మాజీ మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. ఆలయ పూజారులు మాజీ మంత్రికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు సుపరిపాలన సాగాలని ఆ పరమేశ్వరుణ్ణి కోరుకొంటున్నాను. రాష్ట్రంలో వర్షాలు సంవృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండి సిరి సంపదలతో రైతాంగం ఆనందంగా ఉండాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం కృష్ణాపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన టిడిపి కార్యకర్త నారాయణస్వామి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడు నారాయణస్వామి సతీమణి ఉమాదేవి, కుమారుడు పోషిత్ ,చెల్లెలు కొమ్మినేని భువనేశ్వరీ లను పరామర్శించి ధైర్యం చెప్పారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంట టిడిపి నాయకులు అపస్వామి నాయుడు, మాజీ సర్పంచ్ నారాయణ స్వామి, లక్ష్మీనారాయణ, గంగాధర్, కిష్టప్ప, కృష్ణాపురం గ్రామస్తులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

---

# నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

## కేసుల పురోగతిని పర్యవేక్షిస్తూ ఉన్నతాధికారులకు నివేదించాలి

## కోర్ట్ మానిటరింగ్ సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లకు దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్





**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** సకాలంలో సాక్షులను కోర్టులో హాజరుపర్చి బాధితులకు న్యాయం జరిగేలా, సాక్ష్యాధారాలతో నేర నిరూపణ చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ కోర్ట్ మానిటరింగ్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు, శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫ రెన్స్ హాల్లో జిల్లాలోని కోర్టు మానిటరింగ్ సిబ్బంది, పోలీస్ స్టేషన్లకు చెందిన కోర్టు కానిస్టేబుళ్ల తో సమీక్షా సమా వేశం నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ.. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉన్నతాధి కారులకు నివేదించాలని ఆదేశించారు. అన్ని ట్రయల్ కేసుల్లో సత్వర, సక్రమ విచారణ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోర్టులలో ఛార్జ్ షీట్ ఫైల్ చేసిన అనంతరం కోర్ట్ ద్వారా సంబంధిత కేసులలో సి.సి నెంబర్లను తీసుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పెండింగ్ సమన్లు జారీ అయ్యేలా, వారెంట్లు అమలు జరిగేలా చర్యలు చేపట్టాల న్నారు. నూతనంగా అమలులోకొచ్చిన బి.ఎన్.ఎస్.ఎస్ చట్టాలపై అవగాహన పెంపొందించు కోవాలని సూచించారు. కొత్త చట్టం మేరకు కోర్టు ప్రొసీడింగ్స్ జరిగేలా చూడాలని ఎస్పీ ఆదేశించారు. ప్రతి కోర్టు కానిస్టేబుల్ విధిగా తన పోలీస్ స్టేషన్ కు సంబంధించి కోర్టులో హాజరవుతున్న ప్రతి కేసు గురించి అవగాహన పెంచుకుని సరైన సాక్ష్యాధారాలతో నిందితులకు శిక్ష పడేలా చూడాలన్నారు,ఈ సమావేశంలో ఎస్పీ తో పాటు డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు, సిఐ బొజ్జప్ప, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి , ఐటీ కోర్ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి, కోర్ట్ మానిటరింగ్ సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# మోటార్ల కేబుల్ చోరీ దొంగలపై కఠిన చర్యలు తీసుకోండి

## సీఐకి ధర్మాపురం గ్రామ రైతుల వినతి



గుత్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 11: గుత్తి మండలం ధర్మపురం గ్రామంలో రైతు పొలాల్లో ఉన్న బోరు మోటార్ల కేబుల్ చోరీ చేస్తున్న దుండ గులపై కఠిన చర్యలు తీసుకోవాలని గుత్తి పోలీస్ స్టేషన్కి వెళ్లి సిఐకి అర్జీ సమర్పించిన ధర్మపురం గ్రామ రైతులు శ్రీనివాస్ చౌదరి, ప్రసాద్ యాదవ్, రాఘవేంద్ర, బాలరాజు రంగస్వామి, రైతులంతా కలిసి ఇలాంటివి ముందు ముందు జరగకుండా చూడాలని సిఐకి వినతి పత్రము ఇవ్వడం జరిగింది.

## ‘త్రికిరణ్’ స్టడీ హాల్ ప్రారంభం



**కడప, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** కడప నగరంలోని అప్సర హాల్ ఎదురుగా, అపోలో ఫార్మసి-కపిల్ చిట్స్ పైన ‘త్రికిరణ్’ స్టడీ హాల్ ను ట్రాన్స్కో సీఐ పి. నరసింహారెడ్డి శనివారం ప్రారంభించినట్లు నిర్వాహకులు టి సుబ్బరత్నమ్మ తెలిపారు. అలాగే ‘వెస్ట్ మినిస్టర్’ క్లాస్ రూం లను యోగి వేమన’ యోగా సెంటర్ గురువు పి. అయ్యవారు రెడ్డి ప్రారంభించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడి మృతి



**కనేకల్, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** కనేకల్ టౌన్‌కు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ వార్డ్ సభ్యుడు వీరేష్ అకస్మాత్తుగా మరణించడంతో స్థానికంగా విషాదం నెలకొంది. పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా పేరుపొందిన వీరేష్ మృతి పట్ల వైఎస్ఆర్సీపీ నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వీరేష్ మరణవార్త తెలిసిన వెంటనే కనేకల్ మండలంలోని పార్టీ నాయకులు ఆయన నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్టసమయంలో వైఎస్ఆర్సీపీ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని భరోసా ఇచ్చారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ, “వీరేష్ గారు పార్టీకి అంకితభావంతో పనిచేసిన నాయకుడు. ఆయన సేవలు మరువలేనివి. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి ధైర్యం కలగాలని ప్రార్థిస్తున్నాం” అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బ్రహ్మానందరెడ్డి, ఉపాధ్యక్షుడు మారన్న, చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు హల్లి నాగరాజు, వేమన, పులచర్ల రవి, ప్రకాశ్ రెడ్డి, లోకేష్, హనుమంతరావు, పూలచెరుల వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పెనుకొండ ఆలయాలకు అండగా నిలవండి

◆దేవాదాయశాఖ మంత్రి ఆనంతో మంత్రి సవిత



**పెనుకొండ, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** పెనుకొండలో మూడు పురాతన ఆలయాల అభివృద్ధికి కామన్ గుడ్ ఫండ్(సీజీఎఫ్) నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత కోరారు. తాడేపల్లిలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో మంత్రి సవిత శనివారం మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రమంద జేశారు. పెనుకొండలోని కస్తూరి రంగనాథ స్వామి ఆలయం అభి వృద్ధికి రూ. కోటీ 90 లక్షలు మంజూ రయ్యాయని, తక్షణమే సాంకేతిక అనుమతివ్వాలని కోరారు. చారిత్రాత్మకమైన ప్రాచీన ఆలయం ఇముక్తేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి సీజీఎఫ్ నిధులు మంజూరు చేయాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి రూ.5.33 కోట్లు అవసరం కాగా, ఆలయ కమిటీ రూ.కోటీ 6 లక్షల వరకూ సమకూర్చిందన్నారు. మిగిలిన నిధులు సీజీఎఫ్ నుంచి విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజక వర్గంలోని రామభద్ర ఆలయ అభివృద్ధికి కూడా సీజీఎఫ్ నిధులు మంజూరు చేయాలని మంత్రి సవిత కోరారు. మంత్రి సవిత వినతి మేరకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సానుకూలంగా స్పందించారు. పెనుకొండలో ఆలయాల

## కనకదుర్గ మల్లేశ్వరి స్వామి ఆలయ కమిటీ సభ్యులుగా పనబాక భూలక్ష్మి ప్రమాణ స్వీకారం






**నాయుడుపేట, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** విజయవాడ నగరంలోని ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గ మల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులుగా నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం కనకదుర్గ మల్లేశ్వర స్వామి ఆలయంలో జరిగిన ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న పనబాక భూలక్ష్మి కమిటీ సభ్యులుగా ఆలయ కమిటీ చైర్మన్ రాధాకృష్ణ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పనబాక భూలక్ష్మి సేవా సమితి సభ్యులు పనబాక గంగరాజు, పనబాక గంగాధరయ్య, పనబాక మనిశ్విని తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు

◆అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మంత్రి ఆనం హామీ ఇచ్చారు.



**నాయుడుపేట, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** నాయుడుపేట మండలంలోని విన్నమాల గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో 4వ తిరువళ్ల శనివారం సందర్భంగా నాయుడుపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అత్తికాయల సుబ్రహ్మణ్యం, రాజేశ్వరి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి కె.విజయ్ కుమార్ స్వామివారికి పూజలు చేసి అత్తికాయల సుబ్రహ్మణ్యం దంపతులను ఆశీర్వదించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్తికాయల ధనుంజయ, సుకన్య, షాజహాన్, బాలకృష్ణ,పుల్లయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమంలా కోటి సంతకాల సేకరణ

◆మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**నాయుడుపేట, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. శనివారం నాయుడుపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిరసిస్తూ వైఎస్ఆర్సీపీ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమ కార్యక్రమ పోస్టర్‌ను సూళ్లూరుపేట నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ పరిశీలకు బీరేంద్ర వర్మ తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ.. దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా పేద రోగులు, పేద విద్యార్థుల కోసం 17 మెడికల్ కళాశాలలను వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకు వచ్చిందన్నారు. అందులో 10 కళాశాలలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం అమ్ముకునేందుకు విమర్శించారు.అక్టోబర్ 11వ తేదీ నుంచి నవంబర్ 22వ తేదీ వరకు రచ్చబండ కార్యక్రమం, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. నవంబర్ 12వ తారీఖున జిల్లా కేంద్రాలలో ప్రజలు, ప్రజా సంఘాలు, మేధావులు, విద్యార్థులతో కలిసి భారీ స్థాయిలో ర్యాలీలు నిర్వహిస్తామన్నారు.నవంబర్ 24వ తేదీన జిల్లా కేంద్రాల నుంచి పార్టీ కార్యాలయానికి కోటి సంతకాల పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైయస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షుల తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, వైసీపీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవ రెడ్డి, నాయుడుపేట మండల వైసీపీ అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్,సూళ్లూరుపేట ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి, నాయుడుపేట ఎంపీపీ కోరుకొండ ధనలక్ష్మి,పెళ్లకూరు జడ్పిటిసి సభ్యులు నన్నం ప్రిస్కిల్లా,వదిలి ఎంపీపీ గడ్డం అరుణ రెడ్డి,వైసిపి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఈదా రత్నశ్రీ, పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## రుయా కార్మికుల రిలే దీక్షలు ప్రారంభం

**తిరుపతి, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** రుయా ఆసుపత్రిలో దాదాపు 20 ఏళ్ల పైబడి నుండి పనిచేస్తున్నటువంటి కార్మికులను కొత్తగా కాంట్రాక్ట్ తీసుకున్నటువంటి పద్మావతి కంపెనీ కాంట్రాక్టర్ భాస్కర్ నాయుడు టెండర్ తీసుకుని కేవలం వారం రోజులు మాత్రమే అయినది. ఎన్నో ఏళ్ల నుండి పని చేస్తున్నటువంటి కార్మికులను హఠాత్తుగా మీకు 50 సంవత్సరాలు పైబడింది మీరు రేపటి నుంచి పనిలోకి రాకూడదని కార్మికులను అర్ధాంతరంగా పనిలో నుంచి నిలిపివేశాడు. దీనికి నిరసనగా కార్మికులు రుయా ఆసుపత్రి ప్రాంగణంలో నేడు శనివారం ఉదయం సిఐటియు ఆధ్వర్యంలో రిలే నిరసన దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రుయా ఆసుపత్రి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కే వేణుగోపాల్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి సుబ్రమణ్యం, సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు పి బుజ్జి, ఎం మాధవ్ ప్రసంగించారు.

# ప్రతి రైతుకూ ఆదాయం రెట్టింపు చేయడమే లక్ష్యం

## ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్







**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన కార్యక్రమంతో అన్నమయ్య జిల్లాలోని ప్రతి రైతుకు ఆదాయం రెట్టింపు చేయడమే లక్ష్యమని, వ్యవసాయ ఉత్పాదకత పెంచడం ఎక్కువ భూమిని సాగులోకి తీసుకురావడం పంట రుణాలను రైతులందరికీ చేరవేయడమే లక్ష్యంగా ఈ పథకం అమలవుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం ఉదయం... దేశవ్యాప్తంగా 100 జిల్లాలలో ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాయచోటి కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ హాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రధానమంత్రి ప్రారంభ కార్యక్రమం అనంతరం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన కార్యక్రమంలో ఎంపిక కాబడిన 100 ఆకాంక్షిత వ్యవసాయ జిల్లాలలో అన్నమయ్య జిల్లా ఎంపిక కావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వ్యవసాయం, పాడి పరిశ్రమ, ఉద్యానవనం మరియు ఇతర అనుబంధ రంగాలు జిల్లాలో అభివృద్ధి చెందుతాయని ఆకాంక్షించారు. వ్యవసాయంలో తక్కువ ఉత్పాదకత, క్లిష్టతర వ్యవసాయ పరిస్థితులు మరియు సగటున తక్కువ వ్యవసాయ రుణాలు తీసుకునే పరిస్థితులు ఉండే కనీసం ఒక జిల్లాను ఆకాంక్షిత వ్యవసాయ జిల్లాగా తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వ్యవసాయం ఉత్పాదకత పెంపు, వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా పంటల మార్పు మరియు సానుకూల వ్యవసాయ పద్ధతులను అనుకరించేలా చేయడం, పంచాయతీ మరియు బ్లాక్ స్థాయిలో పంట కోత అనంతరం పంట నిల్వకు అవసరమైన చర్యలు, నీటి వనరుల లభ్యతను పెంచడం, స్వల్ప మరియు దీర్ఘకాలిక రుణాల లభ్యత అనే 05 లక్ష్యాలతో ఈ పథకం అమలవుతుందన్నారు. కేవలం వ్యవసాయ శాఖ మాత్రమే కాకుండా గ్రామీణ అభివృద్ధి, సహకార, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, పశుసంవర్ధక, పాడి, మత్స్య తదితర రంగాలకు నీతి ఆయోగ్ నాబార్డ్ తదితర శాఖలు మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆకాంక్షిత వ్యవసాయ జిల్లాలలో రైతుల జీవితాలను మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అన్నమయ్య జిల్లాలో కేవలం 16 శాతం మాత్రమే సాగు చేయబడిందని, దీనికి ప్రధాన కారణం వర్షాలు సకాలంలో పడకపోవడం వల్ల అని పేర్కొన్నారు. ఎకరాకు వచ్చే ఉత్పాదకత మన జిల్లాలో తక్కువగా ఉందని గోదావరి జిల్లాలలో ఉత్పాదకత ఎక్కువగా ఉంటుందన్నారు. గోదావరి జిల్లాలలో సంవత్సరానికి మూడు పంటలు వస్తాయని మన అన్నమయ్య జిల్లాలో సంవత్సరానికి ఒక పంట రావడం కూడా కష్టం అవుతుందన్నారు. బ్యాంకుల నుండి పంట రుణాలు తీసుకునేవారు మన జిల్లాలో తక్కువగా ఉన్నారని, బ్యాంకులు అందించే సదుపాయాన్ని ఎక్కువమంది రైతులు వినియోగించుకోలేక పోతున్నారన్నారు. ఈ ముఖ్యమైన సమస్యలను పరిష్కరించే విధంగా ప్రధానమంత్రి తన ధాన్య కృషి యోజన కార్యక్రమం అమలవుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా జిల్లాలో మూడు వేలకు పైగా చిన్న తరహా చెరువులు ఉన్నాయని వీటిని అభివృద్ధి చేయడం, వర్షం వచ్చినప్పుడు ఈ ట్యాంకులన్నిటిని నింపడం ఈ పథకంలో భాగమన్నారు. ఈ పథకం ద్వారా అన్ని మండలాలలో కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలను నిర్మించడం జరుగుతుందన్నారు. రైతులు పంటకు వాడే యూరియా ఎక్కువగా ఉండకుండా సుస్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించడం కూడా ఇందులో భాగమన్నారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ ద్వారా మరింత భూమి సాగులోకి వస్తుందని, దీనికి అదనంగా ఈ కార్యక్రమం జోడైతే జిల్లాలోని రైతులందరికీ ఆదాయం రెట్టింపు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి (ఇన్చార్జ్) మజీద్ అహ్మద్, జిల్లా ఉద్యాన కొన శాఖ అధికారి సుభాషిని, పిడి ఏపీఎమ్ఐపి లక్ష్మీ ప్రసన్న, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్, నాబార్డ్ అధికారి విజయ విహారి, ఎల్డీఎం ఆంజనేయులు, జిల్లా సహకార శాఖ అధికారి గురు ప్రకాష్, మత్స్యశాఖ అధికారి సుశ్మిత, జిల్లా సాగునీటి శాఖ అధికారి సాయిరాం ప్రసాద్, ప్రకృతి వ్యవసాయ రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో పుట్టపర్తిని అభివృద్ధి చేద్దాం

## భగవాన్ సత్యసాయి బాబా 100వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ పోతుల సురేష్, బీజేపీ జిల్లా నేతలు

**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** భగవాన్ సత్యసాయి బాబా 100వ జయంతి ఉత్సవాలను కలిసికట్టుగా కూటమి ప్రభుత్వంలో ఘనంగా నిర్వహిద్దామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి జిల్లా బిజెపి నాయకులకు పిలుపునిచ్చారు, పుట్టపర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉన్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డినీ శనివారం మాజీ ఎమ్మెల్సీ పోతుల సురేష్ తో పాటు సత్యసాయి జిల్లా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాయర్ హరికృష్ణ, స్టేట్ కౌన్సిల్ సభ్యులు సునీల్ వైట్ల , అధికార ప్రతినిధి జ్యోతి ప్రసాద్ టౌన్ ప్రెసిడెంట్ కళ్యాణ్ ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ బాలగంగాధర్ ట్రెజరర్ సురేంద్ర , కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు జిల్లా బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు, ముందుగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు, పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేద్దామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి బిజెపి నాయకులను కోరారు, కూటమి పార్టీల సహకారంతో పుట్టపర్తి ని అభివృద్ధి పథంలో తీసుకెళ్దామని సూచించారు, అదేవిధంగా నవంబర్ మాసంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వందల జయంతోత్సవాలను ఘనంగా నిర్వహిద్దామని కార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,రాష్ట్ర మంత్రులు, దేశ విదేశాల నుంచి ప్రముఖులు పుట్టపర్తికి విచ్చేస్తారని గుర్తు చేశారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఆశీస్సులతో సత్యసాయి జిల్లా అభివృద్ధితోపాటు పుట్టపర్తి మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులతోపాటు టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు గంగాధర్ నాయుడు అంబులెన్స్ రమేష్ సురేష్ రమేష్ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 'చిక్కడ్ సాహెబ్' ఉరుసు ఉత్సవాలు





**రాయచోటి, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని బండ్లపెంటలో వెలిసిన 'చిక్కడ్ సాహెబ్' శుక్రవారం గంధం, శనివారం ఉరుసు ఉత్సవాలు ఘనంగా జరిగాయి.శనివారం ఉరుషు రోజు రాత్రి తొమ్మిది గంటలకు గొప్ప ఖవాలి పోటీ జరిగింది. పోటీ అంతా ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని చెందిన ప్రముఖ టీవీ సింగర్ అసద్ నషాద్ సబ్రీ, కర్ణాటక రాష్ట్రానికి చెందిన టీవీ గాయని యాస్మీన్ తాజ్‌ల మధ్య గొప్ప ఖవాలి పోటీ సాగిందని ఈ సందర్భంగా హజ్రత్ చిక్కడ్ సాహెబ్ దర్గా కమిటీ జాయింట్ సెక్రెటరీ ఎస్.కె. మొద్దీన్ చెప్పారు. అన్నమయ్య జిల్లా నుండే కాకుండా వారిలో ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున స్వామి వారి భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు దర్గా కమిటీ వారు భోజన సౌకర్యం కల్పించారు. ఈ ఉరుసు ఉత్సవాలను హిందూ ముస్లిం సోదరులందరూ కలిసి విజయవంతం చేశారు.

# 'మోగ్లీ 2025' రిలీజ్ డేట్ ఫిక్స్

'బబుల్ గమ్'తో సక్సెస్ అందుకున్న హీరో రోషన్ కనకాల తాజాగా 'మోగ్లీ 2025'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత, దర్శకుడు సందీప్ రాజ్ (కలర్ ఫోటో) దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఫారెస్ట్ నేపథ్యంలో సాగే యూనిక్ రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన ఈ సినిమా ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. శనివారం నిర్మాతలు సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేశారు. డిసెంబర్ 12న ఈ సినిమా థియేటర్లలోకి రానుంది. డిసెంబర్ రెండవ వారంలో ఎలాంటి పెద్ద సినిమాలు లేకపోవడాన్ని పెద్ద ప్లస్ పాయింట్‌గా మేకర్స్ భావిస్తున్నట్లు తెలిపారు.



నాని వాయిస్ ఓవర్ ఇచ్చిన ఫస్ట్ గ్లింప్స్‌తో ఈ చిత్రం స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేసింది. ఈ వీడియో ప్రేక్షకులకు 'ది వరల్డ్ ఆఫ్ మోగ్లీ'ని పరిచయం చేసింది. ఎమోషనల్ నెరేటివ్‌లో రోషన్ కనకాల పవర్ ఫుల్ పాత్రను పోషిస్తున్నాడు. సాక్షి సాగర్ మడోల్కర్ హీరోయిన్. వారి అద్భుతమైన కెమిస్ట్రీ ఈ చిత్రంలో హైలెట్‌గా ఉండబోతోంది. బండి సరోజ్ కుమార్ ఒక బలమైన విలన్ పాత్రను పోషిస్తుండగా, హర్ష చెముడు కీలక పాత్రలో కనిపించనున్నారు. రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్ జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: సందీప్ రాజ్, నిర్మాతలు: టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్, సంగీతం: కాల భైరవ, డిఓపి: రామ మారుతి ఎం, ఎడిటర్: కోదాటి పవన్ కళ్యాణ్, ఆర్ట్: కిరణ్ మామిడి, యాక్షన్: నటరాజ్ మాడిగొండ, సహ రచయితలు: రామ మారుతి. ఎం.రాధాకృష్ణ రెడ్డి


## విజయ్ దేవరకొండ కొత్త సినిమా ప్రారంభం



విజయ్ దేవరకొండ తన తదుపరి సినిమాను శనివారం లాంఛనంగా ప్రారంభించారు. దిల్ రాజు నిర్మాణంలో రవి కిరణ్ కోలా దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ చిత్రం మాస్ యాక్షన్, రూరల్ డ్రామా నేపథ్యంలో సాగనుంది. హైదరాబాద్‌లో జరిగిన ప్రారంభ వేడుకకు కీర్తి సురేష్ హాజరుకావడంతో ఆమెనే హీరోయిన్‌గా నటిస్తుందని ఊహాగానాలు బలపడ్డాయి. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ సినిమాపై అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## హనీమూన్ షెడ్యూల్ కోసం ఎదురుచూస్తున్నాను..

ఇండస్ట్రీ.. ఒక రంగుల ప్రపంచం. ఇక్కడ పైకి కనిపించేవి ఏవి నిజం కాదు. ముఖ్యంగా హీరోయిన్ల విషయంలో అయితే అస్సలు కాదు. వారిపై వచ్చే పుకార్లు అయితే నమ్మడమే చాలా కష్టం. ఈ రూమర్స్ ను కొందరు హీరోయిన్లు సీరియస్ గా తీసుకొని కుమిలి కుమిలి ఏడుస్తారు. ఇంకొందరు మాత్రం ఎంచక్కా నవ్వుకొని.. తిరిగి వాటిపై సెటైర్లు కూడా వెస్తూ ఉంటారు. స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ ప్రస్తుతం అలాంటి సెటైర్ నే వేసింది. తన పెళ్లిపై వస్తున్న పుకార్లను ఒక్క సెటైరికల్ పోస్ట్ తో చెక్ పెట్టింది. వర్షం సినిమాతో తెలుగుతెరకు పరిచయమైంది త్రిష. మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకొని తెలుగులో వారు వీరు అని తేడా లేకుండా అందరి హీరోల సరసన నటించి స్టార్ హీరోయిన్ గా మారింది. ఇక కొత్త హీరోయిన్లు రావడంతో ఉన్నప్పుడే ముద్దగుమ్మ నెమ్మదిగా ఇండస్ట్రీ నుంచి తప్పుకుంది. ఆ తరువాత తమిళ్ లో లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం సీనియర్ హీరోలకు పర్ఫెక్ట్ గా ఛాయిస్ గా మారింది. చాలా గ్యాప్ తరువాత త్రిష విశ్వంభర సినిమాతో టాలీవుడ్ లో రీఎంట్రీ ఇస్తుంది.



తాజాగా తన పెళ్లి వార్తలపై త్రిష స్పందించింది. పెళ్లి లేదు ఏమి లేదు అని స్ట్రెట్ గా చెప్పకుండా సెటైరికల్ గా నా పెళ్లిపై వీరి ఇంట్రెస్ట్ ఏంటో అన్నట్లు చెప్పుకొచ్చింది. ' నా కోసం నా జీవితాన్ని ప్లాన్ చేసేవారిని నేను ప్రేమిస్తాను. నా హనీమూన్ షెడ్యూల్ ను కూడా ఎప్పుడు ప్లాన్ చేస్తారా అని ఎదురుచూస్తున్నాను' అంటూ రాసుకొచ్చింది. ఈ ఒక్క పోస్ట్ తో అమ్మడు పెళ్లి వార్తలకు ఫుల్ స్టాప్ పెట్టింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. మరి ఈ చిన్నది ఇప్పట్లో పెళ్లి చేసుకుంటుందా.. ? లేదా అనేది చూడాలి.

## అల్లు అర్జున్.. ఇప్పుడు గొప్పోడు అయిపోయాడు

మెగా మేనల్లుడు సాయి దుర్గా తేజ్‌కు రెండేళ్ల క్రితం బైక్ యాక్సిడెంట్ జరిగిన విషయం తెల్సిందే. హెల్మెట్ ఉండడం వలనే తేజ్ బ్రతికి బయటపడ్డాడు. దీంతో అప్పటి నుంచి హెల్మెట్ పెట్టుకోవడం ప్రాణాలను కాపాడుతుందని ప్రజల్లో అవగాహనా పెంచుతూ వస్తున్నాడు. తాజాగా హైదరాబాద్‌లో జరిగిన ది ఫాస్ట్ క్యూరియస్ – ఆటో ఎక్స్పో 2025 లో పాల్గొన్నాడు. ఈ ఈవెంట్‌లో అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చాడు.
ఇక ఒక అభిమాని అల్లు అర్జున్ గురించి ప్రశ్నించగా.. తేజ్ కొద్దిగా ఇబ్బందిగానే సమాధానం చెప్పుకొచ్చాడు. అల్లు అర్జున్ ఇండియాలోనే బిగ్గెస్ట్ హీరోల్లో ఒకరిగాఅయిపోయారు ఇప్పుడు.. చాలా గొప్పోళ్ళు అయిపోయారు ఇప్పుడు' అంటూ చెప్పుకొచ్చాడు. దీంతో మరోసారి బన్నీ ఫ్యాన్స్.. తేజ్ పై విమర్శలు గుప్పిస్తున్నారు. బన్నీ అంటేనే తేజ్ కు నచ్చదు అని, మెగా హీరోల వెంటనే ఉంటాడు అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

జనసేనకు కాకుండా అల్లు అర్జున్.. తన ఫ్రెండ్ కు సపోర్ట్ చేయడం పెద్ద వివాదానికి దారితీసింది. మెగా – అల్లు కుటుంబాల మధ్య అగాధం ఏర్పడింది. బన్నీ చేసిన ఆ ఒక్క పని ఎంతో నెగిటివిటీని తీసుకొచ్చి పెట్టింది. అయినా కూడా బన్నీ తగ్గకుండా నిలబడ్డాడు. ఫ్రెండ్ కోసం తానెప్పుడూ అండగా ఉంటానని చెప్పుకొచ్చాడు. ఇక దీంతో మెగా ఫ్యామిలీ మొత్తం బన్నీకి విరుద్ధంగా మారారు. ముఖ్యంగా తేజ్.. సోషల్



మీడియాల నుంచి బన్నీని తొలగించాడు. అప్పటినుంచి వీరిద్దరి మధ్య మాటలు లేవని టాక్. ఇక చాలా గ్యాప్ తరువాత బన్నీ గురించి తేజ్ మాట్లాడేసరికి మరోసారి ఈ వివాదం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.



- రవీంద్ర జడేజాకు 3 వికెట్లు
- వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్ 140/4
- శుభ్‌మన్ గిల్ అజేయ సెంచరీ
- భారత్ తొలి ఇన్నింగ్స్ 518/5 డిక్లేర్డ్



# మాయ మొదలైంది

**న్యూఢిల్లీ:** బ్యాటర్లు, బౌలర్లు మెరుపు ప్రదర్శనలతో కదం తొక్కగా వెస్టిండీస్‌తో రెండో టెస్టుపై భారత్ పట్టు బిగించింది. యశస్వి జైస్వాల్ (175, 258 బంతుల్లో 22 ఫోర్లు), శుభ్‌మన్ గిల్ (129 నాటౌట్, 196 బంతుల్లో 16 ఫోర్లు, 2 సిక్సులు) శతక మోత మోగించగా.. నితీశ్ కుమార్ రెడ్డి (43, 54 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులు), ధ్రువ్ జురెల్ (44, 79 బంతుల్లో 5 ఫోర్లు) కీలక ఇన్నింగ్స్‌లతో రాణించారు. బ్యాటర్లు సమిష్టిగా రాణించగా భారత్ తొలి ఇన్నింగ్స్‌ను 518/5 పరుగులకు డిక్లరేషన్ ప్రకటించింది. స్పిన్నర్లు రవీంద్ర జడేజా (3/37), కుల్‌దీప్ యాదవ్ (1/45) మాయాజాలంతో వెస్టిండీస్ విలవిల్లాడింది. జడేజా, కుల్‌దీప్ దెబ్బకు వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 140 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంకా 378 పరుగుల వెనుకంజలో కొనసాగుతుంది. నేడు తొలి రెండు సెషన్లలోపే విండీస్‌ను ఆలౌట్ చేసి ఫాలోఆన్ ఆడించే వ్యూహంలో భారత్ కనిపిస్తోంది.

## జడేజా మాయజాలం

టీ విరామానికి ముందు బ్యాటింగ్‌కు వచ్చిన వెస్టిండీస్ ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓపెనర్లు జాన్ కాంప్‌బెల్ (10), చందర్‌పాల్ (34) కొత్త బంతిని సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. కాంప్‌బెల్ రెండు ఫోర్లతో ఆకట్టుకోగా.. చందర్‌పాల్ సైతం బౌండరీలు సాధించాడు. దీంతో కరీబియన్ శిబిరంలో సానుకూల వాతావరణం ఏర్పడింది. కానీ పేసర్లతో కొత్త బంతిని పంచుకున్న లెఫ్టార్మ్ స్పిన్నర్ రవీంద్ర జడేజా.. మ్యాజిక్ చేశాడు. జడేజా మాయలో కరీబియన్ బ్యాటర్లు గింగిరాలు తిరిగారు. ఓపెనర్లు కాంప్‌బెల్, చందర్‌పాల్ సహా రోస్టన్ ఛేజ్ (0)ను జడేజా సాగనంపాడు. క్రీజులో కుదురుకున్న మెరుగ్గా ఆడుతున్న నం.3 బ్యాటర్ అలిక్ (41)ను చైనామన్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ వెనక్కి పంపాడు. 107/4తో వెస్టిండీస్ పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది. షారు హెూప్ (31 నాటౌట్), వికెట్ కీపర్ టెవిన్ (14 నాటౌట్) మరో వికెట్ పడకుండా జాగ్రత్త వహించారు.

**స్కోరు వివరాలు:**
భారత్ తొలి ఇన్నింగ్స్ : జైస్వాల్ (రనౌట్) 175, రాహుల్ (స్టంప్డ్) టెవిన్ 38, సుదర్శన్ (ఎల్బీ) వారికన్ 87, గిల్ నాటౌట్ 129, నితీశ్ (సి) సీయల్స్ (బి) వారికన్ 43, జురెల్ (బి) ఛేజ్ 44, **ఎక్స్‌ట్రాలు:** 2, **మొత్తం:** (134.2 ఓవర్లలో 5 వికెట్లకు) 518 డిక్లేర్డ్.

**వికెట్ల పతనం:**
1-58, 2-251, 3-325, 4-416, 5-518.
**బౌలింగ్:** జైడెన్ 22-2-88-0, అండర్సన్ 17-2-71-0, గ్రీవ్స్ 14-1-58-0, ఖారీ పీయరీ 30-2-120-0, జోమెల్ వారికన్ 34-6-98-3, రోస్టన్ ఛేజ్ 17.2-0-83-1.
**వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్:** జాన్ కాంప్‌బెల్ (సి) సుదర్శన్ (బి) జడేజా 10, చందర్‌పాల్ (సి) రాహుల్ (బి) జడేజా 34, అలిక్ (సి) జడేజా (బి) కుల్‌దీప్ 41, హెూప్ నాటౌట్ 31, ఛేజ్ (సి,బి) జడేజా 0, టెవిన్ నాటౌట్ 14, ఎక్స్‌ట్రాలు : 10, మొత్తం : (43 ఓవర్లలో 4 వికెట్లకు) 140.
**వికెట్ల పతనం:**
1-21, 2-87, 3-106, 4-107.
**బౌలింగ్:** బుమ్రా 6-3-18-0, సిరాజ్ 4-0-9-0, జడేజా 14-3-37-3, కుల్‌దీప్ 12-3-45-1, వాషింగ్టన్ 7-1-23-0.

## శుభ్‌మన్ శతకం

ఓవర్‌నైట్ స్కోరు 20తో రెండో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ శతక మోత మోగించాడు. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (175) ద్వి శతకం సాధించేలా కనిపించాడు. ఆరంభంలో ఆచితూచి ఆడాడు. ఎదురుదాడి చేయాల్సి తరుణంలో వికెట్ల మధ్య సమన్వయ లోపంతో రనౌట్‌గా నిష్క్రమించాడు. రెండో రోజు ఆటలో 2 పరుగులే జోడించిన జైస్వాల్ నిరాశగా నిష్క్రమించాడు. నితీశ్ కుమార్ రెడ్డి (43, 54 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులు) ధనాధన్ జోరు చూపించగా.. గిల్ సైతం దూకుడుగా ఆడాడు. 9 ఫోర్లతో 95 బంతుల్లో 50 పరుగులు చేసిన గిల్.. 13 ఫోర్లు, 1 ఓ సిక్సర్‌తో 177 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. నితీశ్ అవుటైనా.. ధ్రువ్ జురెల్‌తో కలిసి గిల్ మరో కీలక భాగస్వామ్యం నిర్మించాడు. జురెల్ (44) ఐదు ఫోర్లతో గిల్‌కు చక్కటి సహకారం అందించాడు. 134.2 ఓవర్లలో 5 వికెట్లకు 518 పరుగుల భారీ స్కోరు చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌ను డిక్లరేషన్ ప్రకటించింది. వెస్టిండీస్ బౌలర్లలో స్పిన్నర్ జోమెల్ వారికన్ (3/98) మూడు వికెట్లు పడగొట్టాడు. రోస్టన్ ఛేజ్ (1/83) ఓ వికెట్ ఖాతాలో వేసుకున్నాడు.



Truth of News
సూర్య వాస్తవం
RNI NO : APTEL/25/A0239
http://www.suryavastavam.in



# విలువల విధ్వంసాన్ని ఆపేదెవరు ?



**అనంతపురం క్రైమ్, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** పెళ్లి శాశ్వతంగా ఉండే బంధం కాదనే అభిప్రాయం ఈ మధ్య చాలామందిలో వచ్చిందేమో అని అనిపిస్తుంది. పరిసరాల ప్రభావం, నిర్లిప్త ధోరణి, దేనిపట్ల స్పందించని మనస్తత్వం, మంచి చెడులను విశ్లేచించ లేకపోవడం, మరీ ముఖ్యంగా సామాజిక సమగ్రత పట్ల కనీస అవగాహన లేకపోవడం, ఎదుటి వ్యక్తుల కులం మతం ప్రాంతం భాష సంస్కృతి పట్ల ఏహ్యాభావం పెంచుకుంటున్నారు. సమాజ పురోగతికి కారణమైన మంచి మానవ సంబంధాలు లేకపోవడం, అలాగే కూలుతున్న కుటుంబ వ్యవస్థ, ఆర్థిక దిగజారుడు, నీచ సంస్కృతి, అభిప్రాయ బేధాలు, అలవాట్లు, కట్టుబాట్లు, అంతరాలు, మనుషుల మధ్య విచ్చిన్నానికి కారణమవుతున్నాయి. కొన్ని సందర్భాల్లో వంధత్వం, ఎమోషనల్ ఇంబ్యాలెన్స్, ఒత్తిడి, ఆందోళన, కోపం, చిరాకు అనారోగ్య కారణాలు శాశ్వత బంధానికి ముగింపు పలుకుతున్నాయి. ఇక్కడ పెళ్లి చేసుకుని విదేశాలకు తీసుకెళ్లడం అక్కడ వారి నిజస్వరూపం తెలియడం చేసేదేమి లేక సర్దుకుపోవడం లేక విడాకులు తీసుకోవడం జరుగుతుంది. స్త్రీలలో ఎక్కువగా ఫ్రిజిడిటీ లేదా లైంగిక ఆసక్తి లేకపోవడాన్ని (లైంగిక ఉదాసీనత) లేదా తగిన పరిస్థితులు లైంగిక సంతృప్తి పొందలేక పోవడానికి సూచిస్తుంది. దీన్ని 'హైపోగైనస్మస్ అంటారు. మానవ సంబంధాలు అంటే వ్యక్తులు ఒకరితో ఒకరు ఎలా వ్యవహరిస్తారో తెలిపే పరస్పర చర్యలు. ఇవి స్నేహం, ప్రేమ, ఆత్మీయత, అప్యాయత వంటి భావనలను కలిగి ఉంటాయి. పనిప్రదేశంలో సామాజిక సంబంధాలపై పరి శోధన చేసే "హ్యూమన్ రిలేషన్స్" అనే రంగంలో, మానవ ప్రవర్తనను అర్థం చేసుకోవడం, వ్యక్తిగత వృత్తిపరమైన సంబంధాలను మెరుగుపరచడంపై దృష్టి పెడతారు. కుటుంబ వ్యవస్థ బాగా కొనసాగాలంటే మనమేం చేయాలి కుటుంబ వ్యవస్థను అర్థం చేసుకోవాలి. ముందుగా మనకున్న కుటుంబం గురించి తెలుసుకోవాలి. ఇంట్లో పెద్దవారిపై ఎందుకు గౌరవం కలిగి ఉండాలో, తెలిసి ఉండాలి. ముఖ్యంగా ఒకరంటే ఒకరికి నమ్మకం.. ఒకరి స్వభావం గురించి ఒకరికి అవగాహన కలిగి ఉంటూ, ఒకరిపై ఒకరికి సదభిప్రాయం కలిగి ఉండాలి. అప్పుడే కుటుంబ వ్యవస్థ బాగా కొనసాగాలంటే మనం ఏం చేయాలో మనకొక ఆలోచన పుడుతుంది. కుటుంబ సభ్యుల వలన ప్రయోజనం పొందుతూ, వారి గురించి ఆలోచన చేయక, ఇతర ఆలోచనల వైపు దృష్టి సారిస్తూ, ఆసక్తికి అనుగుణంగా మెసలుకోవడం మొదలుపెట్టే వ్యక్తులు కుటుంబంలో ఉంటే, అటువంటి వారి ఆలోచ నలు కుటుంబ సభ్యుల ఐక్యతపై ప్రభావం చూపుతుంది. కలిసి ఉండే కుటుంబంలో ఒక సభ్యుడి ఆలోచన, మిగిలిన కుటుంబ సభ్యులపై ఉన్నప్పుడు, ఆ కుటుంబ దృక్పధం ప్రకారం అతని గురించి ఆలోచన మిగిలిన సభ్యులకు ఉంటుంది. అంటే ఈ విధమైన దృక్పధం వలన ఒకరి గురించి ఒకరికి పట్టింపు ఉంటుంది. ఒకరంటే ఒకరికి ఆప్యాయత ఉంటుంది. అయితే ఇక్కడ అహంకరించడం అనే ఆలోచన మొలకెత్తితే మాత్రం కుటుంబ సభ్యుల మధ్య సంబంధాలు మారతాయి. అంటే కుటుంబ వ్యవస్థ బాగుగా కొనసాగాలంటే, ముందుగా మనమే మన కుటుంబ సభ్యుల గురించి పూర్తి అవగాహన ఏర్పరచుకోవాలి. మాయమై పోతున్నాయి మానవ సంబంధాలు అని పిస్తుంది. ప్రతి రోజు కేరళ నుంచి కాశ్మీర్ వరకు జరుగుతున్న ఉదంతాలు చూస్తుంటే ఇది నిజమని పిస్తుంది. ఈ రోజుల్లో సమాజంలో భార్య భర్త విడాకులు తీసుకోవడం, అక్రమ సంబంధాలు వంటివి పెరిగాయి. నిరాదరణకు గురవుతున్న బాలికలు, మహిళల సంఖ్య ఎక్కువవుతోంది, ఇంట్లోనే వరుసకు సోదరుడు నుంచి చివరికి తండ్రి వరకు లైంగికంగా వేధిస్తున్న ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని పరిస్థితి. ఆశ్చర్య మేమిటంటే, ఇది మామూలే అనే నిర్లిప్త ధోరణిని ప్రజలు వ్యక్తపరచటం. విడాకులు, అక్రమ సంబంధాల వల్ల కుటుంబ వ్యవస్థ కూలిపోవటం, భార్యాభర్తల మధ్య పరస్పర అనుమానాల వల్ల హత్యలు, ఆత్మహత్యలు, తద్వారా వారి పిల్లలు అనాధలు కావడం వంటి విషాదకర పరిణామాలు చోటు చేసుకుంటాయి. క్షణిక సుఖం కోసం అక్రమ సంబంధాలు వివాహ వ్యవస్థ కే సవాల్ విసురుతున్నాయి. రెండు నెలల్లో ముగ్గురు భర్తలను మార్చిన వనిత. ప్రేమ కాదన్నందుకు పదో తరగతి అమ్మాయి తల్లిని చంపిన ఉదంతం. తల్లీ కూతురు తో అక్రమ సంబంధం పెట్టుకొని నవ వరుడిని చంపిన సంఘటన, చదువు చెప్పాల్సిన నలభై ఏళ్ల టీచర్ పదవ తరగతి అబ్బాయితో అక్రమ సంబంధం. ఇటీవల ముగ్గురు పిల్లల తల్లి(39) తన కుమార్తెతో వివాహం నిశ్చయమైన 24 సంవత్సరాల వ్యక్తితో లేచిపోయింది. హైదరాబాద్‌లో గురుమూర్తి అనే వ్యక్తి తన భార్యను అత్యంత కిరాతకంగా నరికి చంపి కుక్కర్లో ఉడకబెట్టి చెరువులో పడేశాడు. మరొక వ్యక్తి మోరీలో పడేసి సిమెంట్ తో కప్పి పడేసింది. అక్రమ సంబంధంతో సుఖ పడదామని ముక్కు పచ్చలారని ముగ్గురు అబ్బాయిలను విషం ఇచ్చి చంపింది ఒక మహా తల్లి. భర్తకు కరెంటు షాకిచ్చి చంపింది ఒక ఇల్లాలు. కర్ణాటక మాజీ డీజీపీ ప్రకాష్‌ను అత్యంత దారుణంగా చంపింది తన భార్య. కేంద్ర మంత్రి మనవరాలిని దారుణంగా హత్య చేశారు తన భర్త. రెండేళ్లు కాపురం చేశాక లవర్ వెళ్లిపోయి పెళ్లి చేసుకుంది మరో యువతి. పదుల సంఖ్యలో పెళ్లిళ్లు చేసుకొని మోసం చేసిన ఘటనలు, హత్యలు కోకొల్లలు. గతంలో ఇలాంటి వార్తలు విన్నప్పుడు ఎక్కడో జరిగింది అనుకునే వారు. కానీ ఇప్పుడు తమ సమీప ప్రాంతాల్లో ఇలాంటి నేర ప్రవృత్తి పెరిగి పోవడం దానికి పేద ధనిక కులం మతం ప్రాంతం అన్నీ సమానంగా ఉంటు న్నాయి. మనిషిని అంతమొందించాలంటే ఎలా అని రోజులకొద్దీ ఆన్లైన్ లో తర్ఫీదు పొందుతున్నారు. పనికి మాలిన పనులు చేయడానికి సాంకేతికతను ఉపయో గించుకుంటున్నారు. ఒక వ్యక్తి పరిపూర్ణమైన వ్యక్తిత్వం కల వారుగా రూపొందడంలో తల్లిదండ్రులు, సమాజం, నేర్చుకునే విద్య, చదివే పుస్తకాలు, చేసే వృత్తి పాటించే నైతిక విలువలు చాలా ముఖ్యమైనవి. వీటన్నిటికీ దూరమై కేవలం సోషల్ మీడియా లోనే వారి జీవితాన్ని గడుపుతూ పరిపూర్ణమైన వ్యక్తిగా రూపొందలేక పోతున్నారు. ప్రేమ ఆప్యాయత అనురాగాలకు దూర మవుతున్నారు. కేవలం ధనార్జనే ధ్యేయంగా బతుకు తున్నారు. సోషల్ మీడియావల్ల అన్ని అనర్థాలే ఉన్నాయి అని చెప్పడం నా ఉద్దేశం కాదు, కొన్ని సందర్భాల్లో ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సామాజిక మాధ్యమాల్లో అందరూ స్పందించి వారికి సహాయం చేస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం కూడా ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాలను సమస్యల పరిష్కారానికి వాడుతుండడం గమనార్హం. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు విద్యార్థులకు విషయ అవగాహన కల్పించడం కోసం కూడా సామాజిక మాధ్యమాలు ఉపయోగ పడుతున్నాయి. ఒకప్పుడు విద్యార్థులకు, ఉద్యోగులకు ఏదైనా సృజనాత్మక ఆలోచన వచ్చినప్పుడు దాని గురించి ఆలోచించి మిత్రులతో చర్చించి దానికి పరిష్కారం కనుగొనేవారు. కానీ ప్రస్తుతం ఏ సందేహం వచ్చినా ఏ ఆలోచన వచ్చినా దానికి సంబంధించి గూగుల్, యూట్యూబ్లో వెతకడం పరిపాటిగా మారింది. బాల్యంలోనే విద్యార్థులకు నైతిక విలువలు, మానవ సంబంధాలు, ప్రేమ, అనురాగం, ఆప్యాయతలు బోధించాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైన, వీటిని విద్యా విధానంలో చేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. విద్యార్థులను, యువకులను ధనార్జక యంత్రాలుగా కాక మానవీయత కలిగిన వారుగా, మంచి పౌరులుగా రూపొందించాల్సిన బాధ్యత సమాజంపై ఉంది. అదే రేపటి తరానికి మార్గదర్శక మవుతుంది. మంచి మానవ సంబంధాలు, ఆరోగ్య ఆహార అలవాట్లు , శారీరక శ్రమ ఉత్తమ జీవన విధానానికి ప్రేరణ అన్న విషయం ప్రజలు విస్మరించారు. అజ్ఞానం, మూఢ విశ్వాసాలు, అవివేకం, పర్యావరణ విధ్వంసం, విలువల విధ్వంసం, విధ్వంసకరమైన అభివృద్ధి పేరుతో, మతం పేరుతో హింస ప్రేరేపిస్తూ జీవిస్తున్నారు. వివాహ వ్యవస్థ సాంఘిక, సాంస్కృతిక, చట్టపరమైన నిబంధనలతో పాటు సమాజంలో ఇద్దరు వ్యక్తుల మధ్య ఒక బంధాన్ని, హక్కులు, బాధ్యతలు ఎత్తి చూపాలి. ఒకరికొకరు మద్దతుగా నిలిచేందుకు, సమాజానికి ఉపయోగపడేందుకు మార్గం సుగమం చేయాలనీ సూచించారు డా. ముచ్చుకోట. సురేష్ బాబు.

> ఈ రోజుల్లో సమాజంలో భార్య భర్త విడాకులు తీసుకోవడం, అక్రమ సంబంధాలు వంటివి పెరిగాయి. నిరాదరణకు గురవుతున్న బాలికలు, మహిళల సంఖ్య ఎక్కువవుతోంది, ఇంట్లోనే వరుసకు సోదరుడు నుంచి చివరికి తండ్రి వరకు లైంగికంగా వేధిస్తున్న ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని పరిస్థితి. ఆశ్చర్య మేమిటంటే, ఇది మామూలే అనే నిర్లిప్త ధోరణిని ప్రజలు వ్యక్తపరచటం.

# స్విమ్స్ - ఆప్తమాలజీ విభాగం ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాసం

**తిరుపతి, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆప్తమాలజీ (కంటి) విభాగం ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు శనివారం మధ్యాహ్నం 3గంటలకు అతిథి ఉపన్యాసం నిర్వహించి నట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ గారు తెలియజేశారు. స్విమ్స్ డీన్ డా. అలోక్ సచన్, రిజస్ట్రార్ డా.అపర్ణ ఆర్ బిట్లా, ఆప్తమాలజీ విభాగాధిపతి డా౹౹ ప్రభంజన్ కుమార్, అతిథి డా. వెంకటాచలం గార్లు జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆప్తమా లజీ విభాగాధిపతి డా. ప్రభంజన్ కుమార్ గారు మాట్లా డుతూ.... హైదరాబాదుకు చెందిన ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా. ఎ. వెంకటాచలం స్విమ్స్ కు వచ్చి శ్రీవారి వైద్యసేవ పథకంలోభాగంగా పేషంట్లను పరీక్షించి అవసర మైన వారికి ఉచితంగా క్యాటరాక్ట్ (శుక్లాలు), గ్లకోమా ఆపరేషన్లు నిర్వహిస్తున్నారని ఈ అవకాశాన్ని టిటిడి లోని రెగ్యులర్ ఉద్యోగులు, పెన్షనర్లు, ఎస్.ఎల్.ఎస్.ఎం.పి.సి.






మరియు సొసైటీలలోని ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు మరియు అందరు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్, ఆప్తాల్మిక్ సర్జన్, హైదరాబాద్ డా.ఎ.వెంకటాచలం మాట్లాడుతూ.... డ్రై ఐ- కంప్యూటర్ విజన్ సిండ్రోమ్ డిజిటల్ పరికరాల వాడకం వల్ల కంటి సమస్యలు వస్తాయని తెలిపారు. కంప్యూటర్ విజన్ సిండ్రోమ్ (సి.వి.యస్) అనేది డిజిటల్ స్క్రీన్ల వల్ల కలిగే కంటి, దృష్టి సంబంధిత సమస్యలు అని, దీనిలో డ్రై ఐ ఒక ముఖ్యమైన లక్షణం, డ్రై ఐ అనేది కళ్ళలో తగినంత కన్నీళ్ళు లేకపోవడం వల్ల వచ్చే ప్రమాదం ఉందని మరియు కంటికి వచ్చే వివిధ రకాల సమస్యలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

# రెడ్‌క్రాస్ సేవలు ప్రశంసనీయం

◆ డీఆర్వో మధుసూదన్ రావు వెల్లడి



**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** మానవతా సేవే రెడ్ క్రాస్ ధ్యేయమని, సేవా భావంతో పనిచేస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ప్రశంసనీయమని డిఆర్వో మధుసూదన్ రావు తెలిపారు. శనివారం ఉదయం మాసాపేటలోని సాయి శుభా కళ్యాణమండపంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ వార్షిక సాధారణ సమావేశాన్ని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు అధ్యక్షతన నిర్వహించారు. తొలుత రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ డ్యూనంట్ చిత్రపటానికి రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులతో కలిసి డిఆర్ఓ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవ చేయాలనే ప్రతి ఒక్కరు రెడ్ క్రాస్ సభ్యత్వాన్ని తీసుకోవాలన్నారు. అన్నమయ్య జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వారు "కరుణ, నిబద్ధతతో మానవ సేవ" అనే రెడ్ క్రాస్ ధ్యేయాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అందరి సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అన్నమయ్య జిల్లా శాఖను ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు.

**నూతన కార్యవర్గం ఏర్పాటు**

సమావేశం అనంతరం అన్నమయ్య జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు 11 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తరువాత చైర్మన్, వైస్ చైర్మన్, ట్రెజరర్ ను ఎన్నుకున్నారు. రాష్ట్ర పాలకమండలి సభ్యులు రవి ప్రకాష్ ఎన్నికల పరిశీలకుడిగా హాజరై ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. ఎన్నిక అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ 11 మంది సభ్యులచే డిఆర్ఓ ప్రమాణ స్వీకారం చేయించారు. వారిలో, డా. పి. రాజశేఖర్ రెడ్డి, చైర్మన్, రిటైర్డ్ ప్రభుత్వ అధికారి, షేక్ మొహమ్మద్ షరీఫ్ - వైస్ చైర్మన్, సామాజిక సేవకుడు, రాయచోటి, డా. వేణుగోపాల్ - ట్రెజరర్, రక్తదాత, చిట్వేల్, డా. జగదీశ్ - సభ్యులు, భారతమాత స్ఫూర్తి కేంద్రం, మదనపల్లె, డా.కె.అపర్ణ- సభ్యులు, అసోసియేట్ ప్రొఫెసర్, జేఎన్‌టీయూ, కలికిరి, డా.వి.ప్రతాప్-సభ్యులు రామాపురం, డా. మహేశ్వరరాజు - ప్రభుత్వ వైద్యులు, రాయచోటి, డా.సుధాకర్‌రెడ్డి- అసిస్టెంట్ డైరెక్టర్, శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల, రాయచోటి, డా. మడితాటి నరసింహారెడ్డి - సభ్యులు, ఇంచార్జ్ ప్రిన్సిపల్, డైట్, రాయచోటి, శ్రీహరీశంకర్ -సభ్యులు, ఐపీఎల్ క్రికెట్ ప్లేయర్ (సీఎస్‌కే), మదనపల్లె, బేబీ - సభ్యులు, అంతర్జాతీయ ఫెన్సింగ్ చాంపియన్, రాయచోటి వారు ఉన్నారు. నూతన కార్యవర్గానికి, రాష్ట్ర కార్యవర్గ కమిటీ సభ్యులుగా ఎంపికైన రాజశేఖర్ రెడ్డి కి డిఆర్ఓ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి డివిజన్ రెడ్ క్రాస్ సెక్రెటరీ శ్రీనివాసులు, భరతమాత స్ఫూర్తి కేంద్రం సభ్యులు గోవర్ధన్, గురవయ్య, కౌన్సిలర్ చంద్రశేఖర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రగిరిలో పవిత్రోత్సవాలకు అంకురార్పణ



**తిరుపతి, సూర్య వాస్తవం, అక్టోబర్ 11:** చంద్రగిరి శ్రీ కోదండ రామస్వామివారి ఆలయంలో అక్టోబరు 12 నుండి 14వ తేదీ వరకు జరగనున్న పవిత్రోత్సవాలకు శనివారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. ఇందులో భాగంగా సాయంత్రం 6నుండి సేనాధిపతి ఉత్సవం, మృత్సం గ్రహణం, రక్షాబంధనం, మేదినిపూజ, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో తెలియక దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. అక్టోబరు 12వ తేదీ ఉదయం 7 నుండి 9 గంటల వరకు చతుష్టానార్చన, పవిత్రప్రతిష్ఠ, సాయంత్రం పవిత్ర హోమాలు జరగనున్నాయి. అక్టోబరు 13న ఉదయం 7 నుండి 9 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు, ఉదయం 9 నుండి 10 గంటల వరకు పవిత్రసమర్పణ, సాయంత్రం పవిత్ర హోమాలు నిర్వహిస్తారు. అక్టోబరు 14న ఉదయం 10.30 గంటలకు మహా పూర్ణాహూతి, కుంభప్రోక్షణ, పవిత్ర విసర్జన, స్నపన తిరుమంజనం, చక్రస్నానం సాయంత్రం 6 గంటలకు వీధి ఉత్సవం నిర్వహించనున్నారు. గృహస్తులు(ఇద్దరు) రూ.200/- చెల్లించి పవిత్రోత్సవాల ఆర్జితసేవలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక పవిత్రం, స్వామివారి తీర్థప్రసాదాలు బహుమానంగా అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ముని హరిబాబు , ఇతర అధికారులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI ) CELL : 80740 10854